ఈనాడు
అమరావతి
కృష్ణా
ఆదివారం అక్టోబరు 6, 2024





భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన

మంగళహారతికి ప్రణామాంజలి

అంతరాలయం చెంత కిటకిట

భక్తితో సువాసిని పూజ..

కలెక్టర్ సృజన, సీపీ రాజశేఖరబాబు పర్యవేక్షణ

తృప్తిగా భోజనం చేస్తూ..

అన్న ప్రసాదిని.. అభయ ప్రదాయని..

అన్నపూర్ణాదేవి దర్శనానికి.. పోటెత్తిన భక్తజనం

విజయవాడ దుర్గగుడిలో దసరా ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు శనివారం అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చింది. శనివారం ఉదయం నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తెల్లవారు జామున 4 గంటల నుంచి రద్దీ కొనసాగింది. రాత్రి 11 గంటల వరకూ సుమారు 80 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మూడు రోజుల్లో రెండు లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చారు. నిత్యం సాయంత్రం వేళ మహానివేదన, పంచ హారతులు, చతుర్వేద స్వస్తి నిర్వహిస్తున్నారు. ఇందుకు సాయంత్రం 6.30 నుంచి 7.30 గంటల వరకూ దర్శనాలను ఆపుతున్నారు. అందుకే సాయంత్రం నుంచి క్యూలైన్లలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటోంది.

కానుకల వెల్లువ.. ఏటా కానుకలు, హుండీ ఆదాయం, పూజలు, దర్శనాలు, ప్రసాదాల విక్రయాలతో రూ.15 కోట్ల ఆదాయం వస్తుంది. ఈ ఏడాది అదనంగా ఆభరణాలను భక్తులు సమర్పిస్తున్నారు. ఓ అజ్ఞాత భక్తుడు తొలిరోజు రూ.2.50 కోట్ల విలువైన వజ్రకిరీటాన్ని ఇచ్చారు. తాజాగా రూ.18 లక్షల విలువైన బంగారు మంగళ సూత్రాలను, ఆరు కిలోల భారీ వెండి హంస పీఠాన్ని సమర్పించారు..



నేడు ఆదివారం కావడంతో దుర్గగుడికి భారీగా భక్తులు తరలిరానున్నారు. రోజు సాయంత్రం దుర్గాఘాట్‌లో నిర్వహిస్తున్న నదీ హారతి, కనకదుర్గానగర్ నుంచి ఆరంభమవుతున్న నగరోత్సవం కనులపండువలా సాగుతున్నాయి.



నేడు శ్రీలలితా త్రిపురసుందరీదేవి దర్శనం..

దసరా ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఆదివారం కనకదుర్గమ్మ లలితా త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనం ఇవ్వబోతోంది.

దర్శన సమయాలు: వేకువన 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు.


జయము జయము దుర్గమ్మ


భలే ఉంది


నృత్య నీరాజనం..


రూ.18 లక్షల విలువైన బంగారు మంగళ సూత్రాలు అందజేస్తున్న.. కొండపి వ్యాపారి అంకురయ్య దంపతులు


వెండి హంస పీఠాన్ని సమర్పిస్తున్న చేబ్రోలు పుల్లయ్య (గుంటూరు)


పరమేశ్వరీ ప్రణతి

– ఈనాడు, డిజిటల్ అమరావతి – న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి, చిట్టినగర్, భవానీపురం, కృష్ణలంక

2029 కల్లా న్యూయార్క్‌కు
విమానం నడుపుతాం

త్వరలో నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్
విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధిపై సమీక్ష


సమావేశంలో ఎంపీలు వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని) కలెక్టర్ బాలాజీ, డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, ఎస్పీ గంగాధరరావు తదితరులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: 2029 నాటికి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అమెరికాలోని న్యూయార్క్ నగరానికి విమాన సర్వీసు నడిపేలా లక్ష్యంగా పెట్టుకున్నట్లు విమానాశ్రయం అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఎంపీ వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన సలహా కమిటీ సమావేశంలో ఆయన కమిటీ వైస్ ఛైర్మన్, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), కలెక్టర్ డీకే బాలాజీ, డైరెక్టర్ లక్ష్మీకాంత రెడ్డి, ఎస్పీ గంగాధరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతికి ప్రముఖుల తాకిడి రోజురోజుకు మరింత పెరుగుతున్నందున వీలైనంత త్వరగా నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇప్పటికే వివిధ కారణాలతో ఆలస్యమైన టెర్మినల్ నిర్మాణ పనులను ముందస్తుగా నిర్ణయించిన 2025 జూన్ నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేయాలన్నారు. ముంబయి సర్వీసును అహ్మదాబాద్ వరకు, విశాఖ సర్వీస్ కోల్‌కతా వరకు పెంచడంతో పాటు పర్యాటకంగా అభివృద్ధి కోసం సింగపూర్, థాయ్‌లాండ్, శ్రీలంకలకు సర్వీసులు నడపాలని కేంద్రం, విమానయాన సంస్థలను కోరినట్లు వెల్లడించారు. ఇక్కడి నుంచి దుబయ్‌కు ఎమిరేట్స్ సర్వీస్ వస్తే యూకే, అమెరికా, ఇతర దేశాలకు ప్రయాణికుల రాకపోకలకు మరింత సౌకర్యంగా ఉంటుందని కేంద్రానికి వివరించినట్లు చెప్పారు. కమిటీ వైస్ ఛైర్మన్, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనుల్లో వేగం మరింత పెంచాలని.. అవసరమైతే వారాంతపు సమీక్షలు నిర్వహించాలన్నారు. భద్రత నేపథ్యంలో విమానాశ్రయం ఆవరణలో ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ గంగాధరరావు కమిటీని కోరారు.


ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవన నమూనా

నిర్వాసితులు, ఇతర సమస్యల పరిష్కారం.. విమానాశ్రయ విస్తరణలో భాగంగా స్థలాలు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చిన హామీలను సత్వరమే నెరవేర్చాలని సలహా కమిటీ నిర్ణయించింది. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, ఏలూరు కాలువపై పైవంతెన నిర్మాణం, కాలువ మళ్లింపు, ప్రైవేట్ లేఔట్ బాధితులకు అజ్జంపూడిలో ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపు సహా ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించింది.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుకు సిద్ధం

ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల

కృష్ణలంక, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ అన్నారు. శనివారం ఆయన విజయవాడ ఆర్టీసీ భవన్‌లో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ కార్మిక సంఘాలకు అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతో కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై తనకు అవగాహన ఉందని, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెడుతూ... సంస్థను లాభాల బాట పట్టించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... ఏపీఎస్‌ఆర్టీసీకి మంచి రోజులు వచ్చాయని, కార్మికుల సమస్యలు తెలిసిన నారాయణరావు సారథ్యంలో ఆర్టీసీ మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విలీనం పేరుతో ఆర్టీసీని నష్టాల బాట పట్టించి కార్మికుల సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి మాట్లాడుతూ... అజాత శత్రువైన కొనకళ్ల అందరితో స్నేహభావం కలిగి ఉంటారని, ఇద్దరం కలిసి పదేళ్లు ఎంపీలుగా పని చేశామని గుర్తు చేశారు. ఆయన హయాంలో ఆర్టీసీ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


సభకు హాజరైన అభిమానులు, కూటమి శ్రేణులు


కొనకళ్లను అభినందిస్తున్న ఎంపీలు బాలశౌరి, కేశినేని చిన్ని, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావు తదితరులు

వెలుగుబాట పట్టించాలి..

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ప్రస్తుతం అంధకారంలో ఉన్నదని, వెలుగు బాట పట్టించాల్సిన బాధ్యత కొనకళ్లపై ఉందన్నారు. కొనకళ్ల సామర్థ్యాన్ని గుర్తించి ముఖ్యమంత్రి ఆర్టీసీ ఛైర్మన్ బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... అన్ని ప్రాంతాలకు బస్సులు వెళ్లేలా, పేదలకు బస్సు ప్రయాణం మరింత సులభతరం అయ్యేలా కొనకళ్ల చర్యలు చేపట్టాలని ఆకాంక్షించారు.

చిత్తశుద్ధితో వరించిన పదవి..

మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ... కొనకళ్ల వ్యక్తిత్వం, ప్రజా సమస్యల పరిష్కారంపై ఆయనకున్న చిత్తశుద్ధి కారణంగానే ఆర్టీసీ ఛైర్మన్ పదవి దక్కిందన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ.. నిరాడంబర వ్యక్తిత్వంతో ప్రజలకు విలువైన సేవలందించిన వ్యక్తి కొనకళ్ల అని కొనియాడారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. పార్టీ కోసం శ్రమించిన నారాయణరావుకు ఆర్టీసీ ఛైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, పంచకర్ల రమేష్ బాబు, కామినేని శ్రీనివాస్, తెనాలి శ్రావణ్‌కుమార్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రామారావు తదితరులు పాల్గొన్నారు.


దసరా తిరుగు ప్రయాణాలకు గిరాకీ

ఈనాడు - అమరావతి

దసరా ప్రయాణాలపై ఈసారి మిశ్రమ స్పందన కనిపిస్తోంది. విజయవాడ నుంచి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు వెళ్లే సర్వీసులకు రిజర్వేషన్లు వేగంగా కావడం లేదు. ఎక్కువ డిమాండ్ తిరుగు ప్రయాణాలకే ఉంది. ఇప్పటికే రోజువారీ తిరిగే సర్వీసులు దాదాపు నిండాయి. ప్రత్యేక బస్సులు ఇప్పుడిప్పుడే నిండుతున్నాయి. ఈ రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

విపరీతమైన డిమాండ్...

పండగకు వివిధ ప్రాంతాల నుంచి జిల్లాకు వచ్చిన వారు.. తిరిగి వెళ్లేందుకు బస్సులకు రిజర్వేషన్లు చేయించుకుంటున్నారు. దసరా మరుసటి రోజు ఆదివారం కావడంతో 13న ఎక్కువ మంది తమ సీట్లను రిజర్వు చేసుకున్నారు. మిగిలిన వారు 14వ తేదీ రాత్రి బుక్ చేసుకుంటున్నారు. ఈ రెండు రోజుల్లోనే అధిక ప్రయాణాలు ఉన్నాయి. రెగ్యులర్ సర్వీసులు.. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు 130, విశాఖపట్నం.. 87, తిరుపతి వైపు.. 70, రాయలసీమ ప్రాంతానికి 77 తిరుగుతుంటాయి. వీటిల్లో ఇప్పటికే దాదాపు 95 శాతం సీట్లు బుక్ అయ్యాయి. దీంతో పండగ ప్రత్యేక బస్సుల్లోనూ ముందస్తు రిజర్వేషన్లు మొదలయ్యాయి. రెండు, మూడు రోజుల్లో ఇవి కూడా నిండే వీలుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు.



ఇతర ప్రాంతాలకు అంతంతే..

ఇప్పటికే విద్యా సంస్థలకు దసరా సెలవులు ఇచ్చారు. అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు కూడా ప్రారంభమయ్యాయి. కానీ విజయవాడ నుంచి హైదరాబాద్, ఉత్తరాంధ్ర, తిరుపతి, రాయలసీమ ప్రాంతాలకు వెళ్లే రెగ్యులర్ సర్వీసుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయి. వీటికి పెద్దగా రిజర్వేషన్లు కావడం లేదు. ఈనెల 5వ తేదీ నుంచి పండగ ముందు రోజు వరకు చూస్తే.. అన్ని బస్సుల్లో సుమారు 70 శాతం పైగా సీట్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఈ ఏడాది భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. విజయవాడ చుట్టుపక్కల ఉత్తరాంధ్ర జిల్లాల వారు ఎక్కువ మంది ఉన్నారు. అయినా ఈసారి విశాఖపట్నం వైపు వెళ్లే బస్సులకు రిజర్వేషన్లు కావడం లేదు. గత నెలలో నగరాన్ని అతలాకుతలం చేసిన వరదల కారణంగా పలువురు ప్రయాణాలను వాయిదా వేసుకున్నట్లు భావిస్తున్నారు.

☛ ఇక్కడి నుంచి వెళ్తున్న వారిలో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారు. విజయవాడ చుట్టుపక్కల జూనియర్ కళాశాలల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నారు. వీరంతా వేర్వేరు జిల్లాల నుంచి వచ్చి చదువుతున్నారు. కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో శుక్రవారం నుంచి తమ ప్రాంతాలకు పయనమయ్యారు. విశాఖపట్నం, రాజమహేంద్రవరం, రాయలసీమ ప్రాంతాలకు భారీగా వెళ్లారు. ఈ మార్గాల్లో రెగ్యులర్ సర్వీసులు 150 నడుస్తుంటాయి. విద్యార్థులు సెలవులకు సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. శుక్రవారం 45, శనివారం 36 ప్రత్యేక బస్సులు తిరిగాయి.

బాలల భవితకు భరోసా

బందరు సర్వజనాసుపత్రిలో ప్రత్యేక కేంద్రం ద్వారా సేవలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

★ మచిలీపట్నం నగరానికి చెందిన యాసిన్ అనే 13 ఏళ్ల బాలుడికి పెదవి, అంగిట్లో చీలిక ఏర్పడటంతో తల్లిదండ్రులు బాల భవిత కేంద్రానికి తీసుకురాగా వైద్యులు పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం అతనికి కేంద్రంలో స్పీచ్ థెరపీ అందిస్తున్నారు.

★ బందరు మండలం మంగినపూడి గ్రామానికి చెందిన వేదాన్షిక అనే చిన్నారికి పాదాలు వంకరగా ఉండడంతో కేంద్రానికి తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షలు చేసిన అనంతరం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మెరుగుపడింది.

..ఇలా అనేక మంది చిన్నారులకు భవితకు జిల్లా బాల భవిత కేంద్రం ఆసరాగా నిలుస్తోంది. మాతా శిశు మరణాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు వారికి సత్వర చికిత్స అందించాలన్న లక్ష్యంతో జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాకు ఈ కేంద్రాన్ని మంజూరు చేశారు. కృష్ణా జిల్లాకు సంబంధించి మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో రూ.1.06 కోట్ల వ్యయంతో దీన్ని ఏర్పాటు చేశారు. వైకాపా హయాంలో దీన్ని సరిగా పట్టించుకున్న దాఖలాలు లేవు. కేంద్రంలోనే ఆసుపత్రి ఓపీ విభాగం ఏర్పాటు చేయడంతో అసలు సిబ్బంది ఎక్కడ ఉన్నారో కూడా తెలియని పరిస్థితులు ఉండేవి. అలాంటి కేంద్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం చొరవతో సేవలు ముమ్మరం చేస్తున్నారు.


చిన్నారికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

ఈ ఏడాది జనవరి నుంచి సేవలు పొందిన చిన్నారుల సంఖ్య..	
వినికిడి పరీక్షలు	: 1391
స్పీచ్‌థెరపీ	: 133
దంత వైద్య పరీక్షలు	: 1231

వేళలు: సెలవు రోజులు మినహా మిగిలిన అన్ని రోజుల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ కేంద్రంలో సేవలు అందిస్తారు.

చిన్నారులకు వరం..

అప్పుడే పుట్టిన శిశువుల దగ్గర నుంచి 18 ఏళ్లలోపు వారు ఈ కేంద్రంలో వివిధ సేవలు పొందవచ్చు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చే లోపాలు, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు, కౌమారదశలో వచ్చే సమస్యలు, దంత సమస్యలు, వినికిడి, దృష్టిలోపాలు తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని సంబంధిత ఆసుపత్రులకు పంపి శస్త్రచికిత్సలు చేయిస్తున్నారు. గ్రహణం మొర్రి, పెదవి, అంగిలిలో చీలిక, పాదాలు వంకర, నెలలు నిండకుండా జన్మించే శిశువులకు వచ్చే శారీరక సమస్యలు, రక్తహీనత, పోషకాహార లోపం, చర్మ వ్యాధులు, ఆటిజం, మాటలు ఆలస్యంగా రావడం, తలసేమియా, మూర్ఛ వ్యాధి ఇలా మొత్తం 44 రకాల వ్యాధులకు ఇక్కడ సేవలు అందిస్తున్నారు.

నిపుణుల పర్యవేక్షణ..

ఈ కేంద్రంలో వివిధ విభాగాల వైద్యులతో పాటు పిల్లల మానసిక నిపుణులు, ఆడియాలజిస్ట్, స్పెషల్ ఎడ్యుకేటర్, ఆప్టోమెట్రిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, డెంటల్ టెక్నీషియన్‌లతోపాటు పలువురు సిబ్బంది అందుబాటులో ఉన్నారు. పిల్లలకు ఆహ్లాదకర వాతావరణంలో సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆటల పరికరాలను కూడా అందుబాటులో ఉంచారు.

ప్రజలు వినియోగించుకోవాలి



బాల భవిత కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై అందరూ అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలి. నవ జాత శిశువులకు కూడా కంటి, చెవి సామర్థ్య పరీక్షలు నిర్వహించి లోపాలను గుర్తించి తగు చికిత్స అందిస్తున్నాం.

– డా.హిమబిందు, ఆర్‌బీఎస్‌కే జిల్లా అధికారి

వేణుగోపాలస్వామి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

బార్లపూడి(కూచిపూడి), న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మొవ్వ మండలం బార్లపూడిలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మండవ కిరణ్మయి, కృష్ణగోపాలపతి దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కోనేరు మంజునాథ్ ఆధ్వర్యంలో అర్చకులు ముందుగా పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. న్యాయమూర్తి దంపతులు ఆలయ ప్రధాన అనంతరం రాజ్యలక్ష్మీదేవిని దర్శించుకున్నారు. మొవ్వ కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి పి.మేరీ కూడా ఈ పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు రామకృష్ణమాచార్యులు, కోనేరు ఆనంద్ తదితరులు సత్కరించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మండవ కిరణ్మయి బార్లపూడిలో జన్మించి ఈ ప్రాంతంలోనే చదువుకున్నారు. ఆమె బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.


ఆలయ ప్రదక్షిణలో జస్టిస్ మండవ కిరణ్మయి దంపతులు



లలితా త్రిపురసుందరిగా రాజ్యలక్ష్మిదేవి, కూచిపూడిలో గాయత్రీదేవి

గాయత్రీదేవిగా కొండలమ్మ



వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా వేమవరం కొండలమ్మ దేవస్థానంలో శనివారం అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులను దర్శనమిచ్చారు. సహస్రనామ కుంకుమార్చన, శ్రీసూక్తహవనం, గాయత్రీ హోమం నిర్వహించారు. మధ్యాహ్నం వడ్డన్నారు, భోగిరెడ్డిపల్లె వారిచే భజన కార్యక్రమాలు, సాయంత్రం ఊంజల్ సేవ, పంచహారతులు, రాత్రికి గుడివాడ శర్మ శిష్యబృందంచే కూచిపూడి నాట్యం, అవనిగడ్డ వారిచే రామాంజనేయయుద్ధం, సత్యహరిశ్చంద్ర, గయోపాఖ్యానం నాటిక ప్రదర్శించినట్లు ఈవో ఆకుల కొండలరావు తెలిపారు.

బాల్యం.. క్రీడలకు దూరం

న్యూస్‌టుడే, పామర్రు గ్రామీణం, మోపిదేవి

జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో వ్యాయామోపాధ్యాయులు లేక విద్యార్థులు శారీరక, మానసిక ఉల్లాసానికి దూరమవుతున్నారు. వివిధ క్రీడల్లో విద్యార్థులకు ఆసక్తి ఉన్నప్పటికీ తర్ఫీదునిచ్చే శిక్షకుల ఉద్యోగాలు భర్తీకి నోచుకోక రాణించలేకపోతున్నారు. విద్యా కాలమాని పట్టికలో ఆటలకు తగిన సమయం కేటాయిస్తున్నప్పటికీ వ్యాయామోపాధ్యాయులున్నచోట క్రీడామైదానాలు లేవు.. మైదానాలుంటే శిక్షకులు లేరు. దీంతో బాలబాలికలు క్రీడలకు దూరమవుతూ శారీరక, మానసికోల్లాసం పొందలేకపోతున్నారు.

జిల్లాలో ఆయా మండలాల్లో ఉన్నత పాఠశాలలు(జిల్లా పరిషత్తు, పురపాలక, గురుకులాలు) 213 ఉండగా వాటిలో 57,805 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ క్రమంలో విద్యతోపాటు, పిల్లలను శారీరకంగా, మానసికంగా బలిష్టంగా తీర్చిదిద్దుతూ, ఆసక్తి గల క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం వ్యాయామోపాధ్యాయులను(పీడీలు, పీఈటీ) ఏర్పాటు చేసింది. జిల్లాలో 202 పీడీ ఉద్యోగాలకుగానూ 148 మంది మాత్రమే పని చేస్తున్నారు. 54 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. పీఈటీ పోస్టుల భర్తీ నిలుపుదల చేయడంతో తగిన అర్హతతో గతం నుంచి పని చేస్తున్న 30 మంది ఆయా పాఠశాలల్లో పీఈటీలుగా కొనసాగుతున్నారు. మొత్తం ఉన్నత పాఠశాలల్లో 201 పాఠశాలలకు మాత్రమే క్రీడామైదానాలున్నాయి. 12 బడులు ఆట స్థలాలు లేకుండానే కొనసాగుతున్నాయి.


వ్యాయామోపాధ్యాయుడు లేని కనుమూరు ఉన్నత పాఠశాల

జిల్లాలో 54 పీడీ ఉద్యోగాలు ఖాళీ

ఉదాహరణలు కొన్ని..

పామర్రు మండలం కనుమూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మూడు నుంచి పదో తరగతి వరకు 151 మంది విద్యార్థులున్నారు. ఇక్కడ పని చేస్తున్న వ్యాయామోపాధ్యాయుడు ఉద్యోగ విరమణ పొందడంతో తర్వాత భర్తీ కాలేదు. దీంతో విద్యార్థులు క్రీడలకు దూరమయ్యారు.

★ పమిడిముక్కల మండలం హనుమంతపురం, తోట్లవల్లూరు మండలం దేవరపల్లి జెడ్పీ పాఠశాలల్లో వ్యాయామోపాధ్యాయులు లేరు. * మోపిదేవి మండలం మోపిదేవి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలల్లో ఒక్కొక్క పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థులున్నారు. వ్యాయామోపాధ్యాయులు లేకుండానే పాఠశాలలు కొనసాగుతున్నాయి.

మెగా డీఎస్సీతో భర్తీ

ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతుల్లో జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలు దాదాపు భర్తీ అయ్యే అవకాశం ఉంది. ఇందులో భాగంగా ఖాళీగా ఉన్న వ్యాయామోపాధ్యాయుల ఉద్యోగాలు కూడా భర్తీ అవుతాయి.

– తాహెరా సుల్తానా, డీఈవో

రైతుల అభ్యున్నతికి కృషి చేస్తా



మాట్లాడుతున్న సుబ్బారెడ్డి, చిత్రంలో కొనకళ్ల నారాయణ, మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి, డిల్లీరావు తదితరులు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులోని విత్తనాభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్, మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ ఛైర్మన్ కొనకళ్ల నారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్ద పీట వేస్తోందన్నారు. డైరెక్టర్లుగా జగదీశ్వరీ, కమతం కాటమయ్యలు బాధ్యతలు స్వీకరించారు. వ్యవసాయ శాఖ కమిషనర్ డిల్లీరావు, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, నంద్యాల జిల్లా తెదేపా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, డోన్ నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 535 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.84/-.

దంతెవాడ ఎన్‌కౌంటర్‌లో పోరంకి మావోయిస్టు?

పెనమలూరు, న్యూస్‌టుడే : ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పోరంకికి చెందిన మావోయిస్టు ఉన్నాడనే సమాచారం స్థానికంగా అలజడి రేపింది. ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్ మృతుల్లో పోరంకికి చెందిన జోరిగే నాగరాజు (55) అలియాస్ చిన్న ఆర్కే, అలియాస్ కైలాసం, అలియాస్ దయ, అలియాస్ విష్ణు ఉన్నారనే సమాచారం ఒక్కసారిగా పోరంకి, కానూరు ప్రాంతాల వాసులను ఉలికి పాటుకు గురిచేసింది. ఆయా ప్రాంతాల్లో నివసించే నాగరాజు బంధుమిత్రులు పత్రికలు, సోషల్ మీడియా ద్వారా తెలుసుకోవడంతో కలవరపాటుకు గురయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో వారు పెనమలూరు పోలీసులను సంప్రదించినట్లు తెలిసింది. తమకు పోలీస్‌శాఖ అనుమతిస్తే ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతానికి వెళతామని, అనుమానాలను నిర్ధారించుకుంటామని పేర్కొన్నట్లు వినికిడి. దీనిపై పోలీసులు మాట్లాడుతూ తమకు అధికారికంగా ఏ సమాచారం అందలేదని, ఖరారైన సమాచారం అందితే రక్త సంబంధీకులకు తెలియజేస్తామని చెప్పి వారి వివరాలు నమోదు చేసుకున్నట్లు సమాచారం. నాగరాజు పోరంకి నివాసి కాగా విజయవాడ ఐటీఐ కళాశాలలో చదువుతూ రాడికల్ ఉద్యమం పట్ల ఆకర్షితుడై 1992 సంవత్సరంలో అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు చెబుతున్నారు. ఆయన ముగ్గురు సోదరులు కూడా ఉద్యమంలోకి వెళ్లినా నాలుగైదేళ్ల అనంతరం తిరిగి జన జీవన స్రవంతిలో కలిసిపోయారు. నాగరాజు ఉద్యమంలోనే కొనసాగుతూ అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగాడు. ప్రస్తుతం ఆయన దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కమాండర్ స్థాయిలో పనిచేస్తున్నట్లు సమాచారం. ఆయనపై కేంద్ర ప్రభుత్వం కనిపిస్తే కాల్చివేత, రూ. 25 లక్షల రివార్డును ప్రకటించింది. ఐటీఐ చదవడంతో కేంద్ర కమిటీ ఆయుధ విభాగం పనులు నాగరాజుకు అప్పగించినట్లు సమాచారం.

7 నుంచి ఎస్‌ఎంసీ సభ్యులకు శిక్షణ

పెదన (గ్రామీణం): కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలోని పాఠశాలల ఎస్‌ఎంసీ సభ్యులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈనెల 7, 8 తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నారు. రాష్ట్ర స్థాయిలో ఆగిరిపల్లి హీల్ ప్యారడైజ్‌లో 13 జిల్లాల కమిటీలకు, విజయవాడ యోగా కళాశాలలో 13 జిల్లాల కమిటీలకు శిక్షణ రిసోర్సు పర్సన్లు అందజేయనున్నారు. జిల్లాలో గుడివాడ, ఉయ్యూరు, మచిలీపట్నం డివిజన్ల నుంచి ఎంపిక చేసిన ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసీ సభ్యులకు రెండు రోజుల పాటు రెసిడెన్షియల్ శిక్షణ అందజేయనున్నారు. ఒక్కో డివిజన్ నుంచి ముగ్గురు ఉపాధ్యాయులను, ఇద్దరు ఎస్‌ఎంసీ సభ్యులను ఎంపిక చేశారు. జిల్లాలో 963 పాఠశాలలకు గాను, 962 పాఠశాలలకు ఎస్‌ఎంసీ కమిటీలు ఇటీవల ఏర్పాటు అయ్యాయి. రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన వారు జిల్లా, మండల, పాఠశాల సమావేశ స్థాయిలో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని జిల్లా సమగ్ర శిక్ష సీఎంఓ టి.రమేష్ తెలిపారు.

సీఎన్‌జీ గ్యాస్ కొరత తీర్చాలి


ఆటోలకు తాడు కట్టి లాగుతూ నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, డ్రైవర్లు

మచిలీపట్నం(గొడుగుపేట): సీఎన్‌జీ గ్యాస్ కొరత సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పోలినాయుడు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని బైపాస్ రహదారి వద్ద ఆటోలకు తాళ్లు కట్టి లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలినాయుడు మాట్లాడుతూ మచిలీపట్నంలో 500 మంది సీఎన్‌జీ ఆటోలపై ఆధారపడి జీవిస్తున్నారని, కానీ రెండురోజులు గ్యాస్ లేక పోవడంతో ఉపాధి కోల్పోయారన్నారు. మరో నాలుగు రోజుల వరకు గ్యాస్ అందుబాటులో ఉండదని చెబుతున్నారని, మచిలీపట్నంలో సీఎన్‌జీ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ ఒకటే ఉండటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు సీఐటీయూ నేత బూర సుబ్రహ్మణ్యం, నాయకులు కరీముల్లా, వెంకటేశ్వరరావు, బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో రూ.41 లక్షల టోకరా

పెనమలూరు, న్యూస్‌టుడే : ఆన్‌లైన్ ట్రేడింగ్, షేర్ల వ్యాపారంలో పెట్టుబడుల పేరిట ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు మోసగాళ్లు రూ.41 లక్షల మేర టోకరా పెట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. కె.లలితారాణి కానూరులోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. ఆమె సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని. ఆమె సెల్‌ఫోన్‌కు గత ఆగస్టులో బ్లాక్‌రాక్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రేడింగ్ కంపెనీ నుంచి వాట్సాప్‌లో ఓ సమాచారం వచ్చింది. దీని నిర్వాహకుడు సునీల్ అగర్వాల్ ఆమెను సంప్రదించి తమ సంస్థలో పెట్టుబడి పెడితే అధిక లాభాలొస్తాయని నమ్మబలికాడు. దీంతో ఆమె విడతల వారీగా రూ.41 లక్షలు పెట్టుబడి పెట్టారు. ఆ మొత్తాన్ని తిరిగి డ్రా చేసుకోవడానికి ప్రయత్నించగా ఫలించలేదు. దీనిపై సునీల్ అగర్వాల్‌ను సంప్రదించగా బెదిరింపు ధోరణిలో మాట్లాడాడు. మోసపోయినట్లు గుర్తించిన ఆమె శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

నందమూరులో టెట్ పరీక్షల సందడి

పెడన, న్యూస్‌టుడే: నందమూరు వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో టెట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఇక్కడ మాత్రమే పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయటంతో వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి పరీక్షలు రాసేందుకు అభ్యర్థులు తరలివస్తున్నారు. రోజుకు ఒక షిఫ్ట్‌కు 190 మంది చొప్పున మొత్తం 380 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారు. శనివారం మొత్తం 298 మంది హాజరయ్యారని కేంద్రం అడ్మిన్ పి.అశోక్‌కుమార్ తెలిపారు.

ఆకట్టుకున్న తాళం భజన పోటీలు


పోటీల్లో పాల్గొన్న పోలవరం భక్తబృందం

ఘంటసాల, న్యూస్‌టుడే: చిట్టూర్పులో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో నిర్వహిస్తున్న తాళం భజన, మురళీ కోలాటం పోటీలు ఆకట్టుకున్నాయి. మల్లేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న ఈ పోటీల్లో పోలవరం, పాతమాజేరు, కొడాలి, లింగారెడ్డిపాలెం, అమీనాపురం భక్త సమాజాలు పాల్గొన్నాయి. న్యాయ నిర్ణేతలుగా పొడుగు ప్రభాకరరావు, ఏసుపాదం వ్యవహరించారు. పోటీల్లో పాల్గొన్న భక్త సమాజాలకు నిర్వాహక కమిటీ సభ్యులు గుత్తికొండ వరప్రసాద్, వేములపల్లి సుధీర్, దాసరి సతీష్, దాసరి సురేష్ జ్ఞాపికలు అందజేశారు.

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బీ బ్లాక్ మూడవ అంతస్తులోని ఈనాడు ఆఫీస్ వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (06 అక్టోబర్ 2024, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలియచేసిన వాట్సాప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు.

పర్యావరణ హిత వాహనాలతో మేలు

సీఎన్‌జీ బజాజ్ ఫ్రీడమ్ 125 ద్విచక్రవాహనం ఆవిష్కరణ


ద్విచక్రవాహనంపై ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అనూరాధ

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : కాలుష్యం, ఖర్చు తగ్గించుకోవాలంటే పర్యావరణ హిత ద్విచక్రవాహనాలను వినియోగించాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. బెంజి సర్కిల్‌లోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో శనివారం వరుణ్ బజాజ్ 25వ వార్షికోత్సవం నిర్వహించారు. తొలి సీఎన్‌జీ ద్విచక్రవాహనం బజాజ్ ఫ్రీడమ్ 125ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరుణ్‌బజాజ్ కొన్నేళ్లుగా నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందుతోందని పేర్కొన్నారు. వరుణ్ బజాజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ.. 25 ఏళ్లలో ఇప్పటివరకు 3.75 లక్షల ద్వి, త్రిచక్ర వాహనాలను విక్రయించామని, 20.5 లక్షల మంది వినియోగదారులకు సేవలందించామని వెల్లడించారు. బజాజ్ ఫ్రీడమ్ ద్విచక్రవాహనానికి రెండు ట్యాంక్‌లున్నాయని, ఒకటి పెట్రోలు, మరొకటి సీఎన్‌జీకి వాడొచ్చని తెలిపారు. బజాజ్ ఆటో రీజనల్ మేనేజర్ (సేల్స్) సి.ఎస్.కరుణాకరన్, ఆటో రీజనల్ మేనేజర్ (సర్వీస్) సచిన్ జైన్, ఏరియా సేల్స్ మేనేజర్ సాదత్ బాషా, ఏఎస్ఎం అశోక్‌రెడ్డి, జీఎం పద్మజ పాల్గొన్నారు. ద్విచక్రవాహనాన్ని రామ్మోహన్, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ అనూరాధ, తెదేపా యువనేత గద్దె క్రాంతికుమార్ ఆవిష్కరించి కొనుగోలుదారులకు తాళాలు అందించారు.

సెల్‌పాయింట్‌లో రజతోత్సవం, దసరా ఆఫర్లు

విశాఖపట్నం (కార్పొరేషన్), న్యూస్‌టుడే: మొబైల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రిటైలర్ సెల్‌పాయింట్ ఇండియా లిమిటెడ్ రజతోత్సవం, దసరా పండుగ సందర్భంగా అద్భుతమైన ఆఫర్లు ప్రకటించింది. లక్కీడ్రాలో మోటార్‌బైక్‌లు, మొబైల్ ఫోన్లు బహుమతులుగా గెలుచుకోవచ్చని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్‌ప్రసాద్ పాండే తెలిపారు. డెబిట్‌కార్డు, ఈఎంఐ, క్రెడిట్ కార్డు ఈఎంఐలతో సహా వడ్డీలేని సులభమైన పద్ధతిలో చెల్లించే సదుపాయం కల్పించారు. ఒప్పో ఎఫ్ 27 5జి సిరీస్, రెనో 12ప్రో 5 జి కొనుగోలుపై రూ.10 లక్షల వరకు పొందే అవకాశం, కొన్ని ఎంపిక చేసిన ఉత్పత్తులపై రూ.20వేల వరకు తగ్గింపు, భాగస్వామ్య బ్యాంకుల ద్వారా 10శాతం వరకు తక్షణ క్యాష్‌బ్యాక్ సదుపాయం, అప్‌గ్రేడ్, మార్పిడి చేయడం ద్వారా రూ.20వేల వరకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. శ్యామ్‌సంగ్, ఎంఐ, ఎల్‌జి, సోని, వర్ల్‌పూల్, హయర్, ఏస్ వంటి ప్రముఖ బ్రాండ్ల ఉత్పత్తులపై 50 శాతం వరకు తగ్గింపు, అన్ని బ్రాండ్ల యాక్సెసరీస్‌పై 60శాతం తగ్గింపు పొందవచ్చని తెలిపారు. సెల్‌పాయింట్ అన్ని రిటైల్ అవుట్‌లెట్స్‌లో, ఆన్‌లైన్ వేదికపై ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

లడ్డూ కల్తీ కారకులను కఠినంగా శిక్షించాలి



ర్యాలీ చేస్తున్న ఆయా సంస్థల ప్రతినిధులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూ అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం వివిధ డిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతూ నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించి మహా పాపానికి ఒడిగట్టారని అన్నారు. దీనిపై త్వరితగతిన విచారణ చేసి దోషులను శిక్షించాలన్నారు. దేవాలయాలకు స్వయంప్రతిపత్తి కల్పించాలని, దేవాదాయ శాఖలో ఉద్యోగాలు చేస్తున్న అన్యమతస్థులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు వర్రే రాజశేఖర్, సహ కార్యదర్శి పిచ్చుక శంకరరావు, కోశాధికారి శ్రీకాంత్, బందరు మండల అధ్యక్షుడు పులవర్తి శ్రీనివాస్, భజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్‌శర్మ మహంకాళి, ఆయా సంస్థల ప్రతినిధులు కూనపరెడ్డి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

విన్నకోట ఎస్సీవాడలో ఉద్రిక్తత

ఎస్సీ ఫిషర్‌మెన్ సొసైటీ కమిటీలో విభేదాలు



భారీ బందోబస్తు

విన్నకోట(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: విన్నకోట ఎస్సీవాడలో శనివారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎస్పీ ఆదేశాలతో మచిలీపట్నం ఏఆర్ పోలీసులు, గుడ్లవల్లేరు, గుడివాడ సర్కిల్ పోలీసులు దాదాపు 50 మంది ఎస్సీవాడలో బందోబస్తు నిర్వహించారు. స్థానిక ఎస్సీ ఫిషర్‌మెన్ సొసైటీ అత్యవసర సమావేశం నిర్వహించేందుకు బందోబస్తు నిర్వహించడం గమనార్హం. సొసైటీకి చెందిన 22 మంది ఎస్సీలు రెండు వర్గాలుగా విడిపోవడమే ఈ ఉద్రిక్తతకు కారణమని భావిస్తున్నారు. దశాబ్దంన్నరకుపైగా ఈ సొసైటీ సభ్యుల్లో పలు వివాదాలు తలెత్తి పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. కొన్ని నెలల కిందట సొసైటీ పాలకవర్గం పదవీ కాలం ముగిసింది. గడువు ముగియక ముందే కొత్త పాలకవర్గం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలా చేయకపోవడంతో కొత్త ప్రభుత్వం రాగానే ప్రత్యేకాధికారిని నియమించారు. అది సరికాదని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలంటూ తాజామాజీ పాలకవర్గంలోని ఒకరు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఎన్నికల నిర్వహణకు సభ్యుల అభిప్రాయం తీసుకోవాలని కోర్టు ఆదేశాలతో మత్స్యశాఖ అధికారులు శనివారం సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. తాజామాజీ పాలకవర్గం సొసైటీ జమాఖర్చులు చెప్పందే ఎన్నికలు నిర్వహించకూడదంటూ మరో వర్గం భీష్మించింది. దీంతో రెండు వర్గాల మధ్య వివాదం భగ్గుమంది. ఎస్పీ ఆదేశాలతో శనివారం గ్రామంలో భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సామాజిక భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందు జమాఖర్చులు సభ్యులకు చూపిస్తే ఎన్నికలకు తమకెలాంటి అభ్యంతరం లేదంటూ ఒక వర్గం పట్టుపట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ నెల 8న జమాఖర్చులు వివరిస్తామంటూ అంగీకరించడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.

పట్టభద్రుల ఓటు నమోదుకు ప్రత్యేక కేంద్రం

విజయవాడ(గాంధీనగర్) : కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల నమోదుకు గాంధీనగర్ ఎన్జీవో భవన్‌లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ తెలిపారు. పట్టభద్రులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నమోదుకు నవంబరు 6వ తేదీ వరకు అవకాశం ఉందని చెప్పారు. శనివారం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

డిసెంబర్‌లో 'బిగ్ భారత్ క్రికెట్ లీగ్' టోర్నీ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏసీఏ అధ్యక్షుడు శివనాథ్, నిర్వాహకులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఐపీఎల్ తరహాలో 'బిగ్ భారత్ క్రికెట్ లీగ్' (బీబీఎల్) క్రికెట్ టోర్నీని డిసెంబరులో విశాఖలో నిర్వహిస్తామని బీబీఎల్ వ్యవస్థాపకుడు చారుణ్య సాయి తెలిపారు. టోర్నీ లోగో, పోస్టర్‌ను శనివారం ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆవిష్కరించారు. లీగ్‌లో మొత్తం వంద జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు ఎంపీకి వివరించారు. బీబీఎల్ సహ వ్యవస్థాపకులు భరణి, చైతన్య, జశ్వంత్, మనీష్, కార్యదర్శి సూరజ్, ఉప కార్యదర్శి రోహిత్, ముఖ్య సలహాదారు రవిశంకర్ పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన నేతలు


మంత్రితో వేణుగోపాలరావు, నారాయణరావు తదితరులు

పెడన, న్యూస్‌టుడే: ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్‌ను పెడన తెదేపా నేతలు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ పార్టీ రాష్ట్ర నేత బొద్దు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన నాయకులు పెడనలో పార్టీ విజయానికి దారి తీసిన పరిస్థితులను వివరించారు. గతంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పనిచేసిన వేణుగోపాలరావుకు తిరిగి నామినేటెడ్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆ పార్టీ నేతలు చందన నారాయణరావు, బళ్ల ప్రసాద్, యక్కల శ్యామలయ్య, యర్రా రాజా తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

ఎన్‌ఎంఎంఎస్ దరఖాస్తుకు 15 వరకు గడువు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్‌కు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 15 వరకు గడువు ఉందని బందరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి బి.చంద్రశేఖర్ సింగ్ తెలిపారు. 2023, 22, 21, 20 సంవత్సరాల్లో ఎన్‌ఎంఎంఎస్‌ ఎంపికయిన విద్యార్థులు పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్త అభ్యర్థులు, రెన్యువల్ చేసుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

సినిమాలు

రేవతి-సత్యం సుందరం
సిరివెన్నెల- రామ్‌నగర్ బన్నీ
సిరివెంకట్- దేవర
రామరాజు: స్వాగ్
- మచిలీపట్నం కార్పొరేషన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

★ నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రధాన రహదారుల మధ్యలో ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఈ సమస్యపై ఈనాడులో కథనాలు ప్రచురించడంతో పాటు పలువురు 'మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకురాగా అధికారులు సమస్యలు పరిష్కరించడంతో స్పందించి గుంతలు పూడ్చించారు. దీంతో ఆ ప్రాంత వాసులతో పాటు రాకపోకలు సాగించేలా ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

★ నగరంలోని చెమ్మనగిరిపేటలో రహదారి పక్కన ఉన్న చెత్త తొలగించకపోవడంతో అది పక్కనే ఉన్న డ్రెయిన్‌లోకి చేరి పోతోంది. అది మురుగు పారుదలకు ఆటంకంగా మారడంతో స్థానికులు 'మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. సమస్య అధికారులకు వివరించడంతో వెంటనే స్పందించి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. సమస్య పరిష్కారం కావడంపై ఆ ప్రాంతవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

? నగరంలోని పోలీసు ఫంక్షన్‌హాల్ ప్రాంతంలోని రహదారి మధ్యలో ఉన్న కల్వర్టు దెబ్బతిని ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. -స్థానికులు

✔ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. - బాపిరాజు, నగరపాలక సంస్థ కమిషనర్

- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

? మచిలీపట్నం-పెడన రహదారి నుంచి బైరాగిపాలెం రహదారిలో చప్టా కింద మట్టి కొట్టుకుపోయింది. ద్విచక్రవాహన చోదకులు గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు.

- వెంకటేశ్వరరావు, బైరాగిపాలెం

✔ సమస్యను పరిశీలించి పరిష్కరిస్తాం.

- సురేష్, ఏఈ, ఆర్ అండ్ బి, మచిలీపట్నం

- న్యూస్‌టుడే, మచిలీపట్నం రూరల్

ఆటోనగర్.. అభివృద్ధికి ఎదురుచూపులు

వసతుల కోసం మెకానిక్‌ల వేడుకోలు ✪ షెడ్లు నిర్మించని వారికి తరచూ నోటీసులు

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

నగరంలోని మెకానిక్‌లకు బందరు మండలంలోని పోతేపల్లిలో స్థలాలు కేటాయించి ఆటోనగర్ ఏర్పాటు చేశారు. ఇది జరిగి ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు అభివృద్ధికి నోచుకోలేదు. గత వైకాపా ప్రభుత్వంలో ఈ సమస్య చెప్పినా పట్టించుకున్న దాఖలాలు లేవు. చాలా మంది వసతులు లేని కారణంగా స్థలాలు ఖాళీగా వదిలేశారు. స్థలాలు పొంది షెడ్లు నిర్మించుకోని వారందరికీ తరచుగా నోటీసులు జారీ చేయడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

ప్రస్తుతం ఆటోనగర్ ఆవరణంతా అధ్వానంగా తయారైంది. వసతులు లేకపోవడంతో అక్కడ షెడ్లు ఏర్పాటు చేసుకోవడానికి చాలా మంది విముఖత చూపిస్తున్నారు. స్థలాలు పొందినవారిలో ఇంకా 110 మందికి పైగా షెడ్లు ఏర్పాటు చేయకపోవడంతో వారికి నోటీసులు జారీ అవుతున్నాయి. కేటాయించిన స్థలంలో 75 శాతం విస్తీర్ణంలో షెడ్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. ఇప్పటివరకు షెడ్లు నిర్మించుకోనందున జరిమానా రుసుము కూడా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని లేదంటే స్వాధీనం చేసుకుంటామని అధికారుల నుంచి హెచ్చరికలు జారీ అవుతున్నాయి.


ఆటోనగర్‌లో తటాకాలుగా మారిన స్థలాలు

110 మందికి పైగా..

అసంపూర్తిగా.. అధ్వానంగా..

నగరంలోని వివిధ ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న మోటారు వాహనాల మెకానిక్‌లకు 1986లో మొత్తం 246 మందికి స్థలాలు పంపిణీ చేశారు. ఇది జరిగి దశాబ్దాలు గడిచినా ఇప్పటివరకు అక్కడికి వెళ్లిన వారి సంఖ్య తక్కువగానే ఉన్నారు. అక్కడక్కడా కొందరు షాపుల నిమిత్తం షెడ్లు ఏర్పాటు చేసుకున్నా వసతులు లేకపోవడంతో వాటిని అసంపూర్తిగానే వదిలేశారు. కొంత మంది షెడ్లు వేసే ఇంకొందరు ఖాళీగా వదిలేశారు. స్థలం ఇచ్చిన రెండేళ్లలో యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలి. వివిధ కారణాలతో చాలా మంది గడువు పొడిగించాలని అడగడంతో ఆ దిశగా అధికారులు అనుమతులు ఇచ్చారు. ఇప్పటికీ చాలా మంది యూనిట్లు ఏర్పాటు చేయకపోవడంతో వివరణ కోరుతూ వారందరికీ విడతల వారీగా నోటీసులు జారీ చేస్తూనే ఉన్నారు.

కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలి

★ ఆటోనగర్‌లో కనీసం మెరక పనులు కూడా చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షం వచ్చినా చాలు వర్షపు నీటితో పాటు మురుగు కలిసి అక్కడ తిష్ట వేసుకుపోతోంది. ఇంకొన్ని ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు మొలిచి చిట్టడవిలా తయారై అసంపూర్తిగా ఉన్న షెడ్లను చుట్టేశాయి. వాటి నుంచి అప్పుడప్పుడు విషసర్పాలు కూడా రావడంతో పక్కనే ఉన్న రోల్డ్‌గోల్డ్ పరిశ్రమల నిర్వాహకులు భయపడుతున్నారు. కేవలం వసతుల లేమి కారణంగా స్థలాలు పొందినవారు ఆటోనగర్‌కు వెళ్లడానికి వెనుకంజ వేస్తున్నారు.


★ అధికారుల నోటీసులకు భయపడి కొందరు షెడ్లు ఏర్పాటు చేసినా మోకాలి లోతు నీళ్లు నిలబడిపోవడంతో వాటిని వదిలేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా మురుగు తటాకాలు, అసంపూర్తి కట్టడాల చుట్టూ ఆవరించిన పొదలు దర్శనమిస్తున్నాయి. ఆటోనగర్ తరవాత ఏర్పాటు చేసిన జ్యూయలరీ పార్కులో అభివృద్ధి పనులు చేపట్టి దానిని గురించి ఎవ్వరూ పట్టించుకోలేదని లబ్ధిదారులు వాపోతున్నారు.

★ కొంతమంది యూనిట్లు ఏర్పాటు చేసినా స్థలం ఖాళీగా ఉన్నట్లు ఆన్‌లైన్‌లో చూపుతోందంటూ వాపోతున్నారు. కనీస అంతర్గత రోడ్లు కూడా లేవు. రోడ్లు, పూర్తి స్థాయిలో విద్యుత్తు సౌకర్యం కల్పించినా షెడ్లు ఏర్పాటు చేసుకుంటామని లబ్ధిదారులు అంటున్నారు. ఇదే విషయాన్ని మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వ హయాంలో అయినా ఆటోనగర్ అభివృద్ధి చెందుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారు.


జ్ఞాపిక అందజేస్తున్న మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్

అభినందనల వెల్లువ

మచిలీపట్నం రూరల్, పెడన, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఛైర్మన్‌గా శనివారం విజయవాడలో బాధ్యతలు చేపట్టిన కొనకళ్ల నారాయణను మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, సినీనటుడు సుమన్, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గొర్రెపాటి సత్యనారాయణ, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తదితరులు విజయవాడలో కలిసి అభినందనలు తెలిపారు. ఆయన సారథ్యంలో ఆర్టీసీ సంస్థ అభివృద్ధి చెందాలని, కార్మిక హిత నిర్ణయాలతో ఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు. ప్రయాణికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యమివ్వాలని విజ్ఞప్తి చేశారు.


సినీనటుడు సుమన్ శుభాకాంక్షలు తెలుపుతూ..


పెడన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్...

శక్తిపటాల ప్రదర్శనలో నిబంధనలు తప్పనిసరి

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: దసరా నవరాత్రుల సందర్భంగా నగరంలో నిబంధనల మేరకే శక్తిపటాల ప్రదర్శనలు నిర్వహించాలని డీఎస్పీ అబ్దుల్ సుభాన్ స్పష్టం చేశారు. ఆర్‌పేట స్టేషన్‌లో శనివారం శక్తిపటాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన ఆయన పలు సూచనలు చేశారు. ఈ నెల 2వ తేదీన బలరామునిపేట వద్ద శక్తి పటాల విషయంలో జరిగిన మూకుమ్మడి ఘటనపై కేసులు నమోదు చేసి 17 మందిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపామన్నారు. ఊరేగింపుల సందర్భంగా రికార్డింగ్ డ్యాన్సులు, హిజ్రాలతో ప్రదర్శనలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదన్నారు. డీజేలకు ఎటువంటి అనుమతులు లేవని, బాణసంచా నిషేధమని స్పష్టం చేశారు.


నిర్వాహకులకు సూచనలిస్తున్న డీఎస్పీ సుభాన్

మహిళా చట్టాలపై అవగాహన

బంటుమిల్లి, న్యూస్‌టుడే: బంటుమిల్లిలోని శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద 'విధాన్ సే సమాధాన్'లో భాగంగా జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య పాల్గొని న్యాయ పరమైన అంశాలను వివరించారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి భాస్కర్ రావు, సీడీపీవో సముద్రవేణి, న్యాయవాదులు యాళ్ల శ్యాంబాబు, తమ్మన సురేష్, తహసీల్దార్ భరత్‌రెడ్డి, ఎస్‌ఐలు గణేష్ కుమార్, పైడిబాబు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య

ప్రధాని మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి

కరఅగ్రహారం(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: ప్రపంచ నాయకుడిగా పేరు గడించిన ప్రధాని నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని మచిలీపట్నం నియోజకవర్గ భాజపా ఇన్‌ఛార్జి సోడిశెట్టి బాలాజీరావు అన్నారు. శనివారం పెద కరఅగ్రహారంలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రానికి అనేక విధాల కేంద్రం సహాయ, సహకారాలు అందిస్తోందన్నారు. ఆ పార్టీ నాయకులు ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, కె.వి.రామారావు, సూరిశెట్టి హరికృష్ణ, నాగరాజు, నరేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదులో బాలాజీ, నాయకులు

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా

బంటుమిల్లి, న్యూస్‌టుడే : నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం మండల తెదేపా కార్యాలయం వద్ద తెదేపా మండల కన్వీనర్ కూపు రెడ్డి వీరబాబు అధ్యక్షతన 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. అత్యధికంగా తాగు నీరు, రహదారులు, మురుగు పారుదల సమస్యలపై వినతలు అందాయి. సంబంధిత శాఖ అధికారులతో ఎమ్మెల్యే చరవాణిలో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంచకర్ల సురేష్, బొర్రా కాశీ విశ్వేశ్వరరావు, నజీర్, జొన్నలగడ్డ కొండలరావు, అట్లూరి రమేష్, రేవు గోపాలకృష్ణ, ఓడుగు తులసీరావు, తదితరులు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్


కృత్తివెన్ను నాగేశ్వరస్వామి ఆలయంలో..


పెడన: అన్నపూర్ణదేవిగా దావోజిపాలెం విజయ అమలేశ్వరీ


తపసిపూడిలో..


కన్యకాపరమేశ్వరి ఆలయంలో గజలక్ష్మీదేవిగా..


గూడూరు: పోలవరం రామలింగేశ్వరస్వామి ఆలయంలో..


పెడన: దావోజిపాలెంలో అన్నపూర్ణాదేవిగా..


ఎస్.ఎన్. గొల్లపాలెంలో..

జగజ్జనని.. విశ్వరూపిణీ

మచిలీపట్నం(గొడుగుపేట), మచిలీపట్నం రూరల్, పెడన గ్రామీణం, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన, న్యూస్‌టుడే: మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడో రోజైన శనివారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. ఎస్.ఎన్.గొల్లపాలెంలో గాయత్రిదేవిగా అలంకరించారు. ఆయా చోట్ల నిర్వహించిన కుంకుమార్చన, ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


భక్తి గీతాలు ఆలపిస్తున్న కాళీపట్నపు ఉమ శిష్య బృందం


బందరు: గీతామందిరంలో సామూహిక కుంకుమ పూజ

రైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

గూడూరు, న్యూస్‌టుడే: జిల్లా సాగైన పంటలను ఈ-క్రాప్‌లో నూరుశాతం నమోదు చేసి అర్హులు అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. శనివారం ఆయన మండల పరిధిలోని రామరాజుపాలెంలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 90శాతం నమోదు ప్రక్రియ పూర్తికాగా ఈకేవైసీ 89శాతం పూర్తయినట్లు తెలిపారు. నూరుశాతం నమోదు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. రైతులు తాము పండించిన పంటలు ఈ క్రాప్‌లో నమోదు చేసుకుని ఈకేవైసీ చేయాలన్నారు. పంటలు నమోదైతేనే సంక్షేమ పథకాల ఫలాలు పొందగలరన్న విషయాన్ని గమనించాలన్నారు. జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎన్.పద్మావతి, ఏవో శివప్రసాద్, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


రామరాజుపాలెంలో నమోదు ప్రక్రియ పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

రేపు పెడనలో 'ప్రజా దర్బార్'

పెడన, న్యూస్‌టుడే: 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9గం.ల నుంచి 12గం.ల వరకు స్థానిక తోటమూలలోని తెదేపా కార్యాలయంలో నిర్వహిస్తామని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, అధికారులు పాల్గొంటారన్నారు.

'స్వచ్ఛ మచిలీపట్నం' సాకారం చేయండి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన చారిత్రక నగరం మచిలీపట్టణాన్ని 'స్వచ్ఛ నగరం'గా తీర్చిదిద్దేందుకు తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ బాలాజీ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం కమిషనర్, ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించి నగరంలో సమస్యలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఏ మాత్రం వర్షం పడినా నగర పరిధిలోని ప్రధాన రహదారులతో పాటు వివిధ ప్రాంతాలు జలమయమై ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించే విధంగా నాలుగు చోట్ల డ్రెయిన్ వాటర్ లిఫ్టింగ్ కోసం పంపు హౌస్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ సమస్యను ప్రస్తావిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజూ నగరం నుంచి సేకరించే చెత్తను తడి, పొడిగా సేకరించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను రీసైక్లింగ్‌కు పంపాలని, తడి చెత్త నుంచి ఎరువు తయారు చేయాలని చెప్పారు. ఇందుకోసం నగర సమీపంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించేందుకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. కమిషనర్ బాపిరాజు, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారి రామకృష్ణ, తహసీల్దార్ మధుసూధనరావు, సర్వేయర్ రాజబాబు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు

పెడన, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులని విశ్రాంత అధికారి మట్టా రాధాకృష్ణమూర్తి అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక విశ్వభారతి హైస్కూల్లో పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. సమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులకు విశేష ప్రాధాన్యముందన్నారు. ఈ సందర్భంగా బీజీకే హైస్కూలు హెచ్‌ఎం తీర్థావతి, విశ్వభారతి ప్రిన్సిపల్ అనుమకొండ గౌరీ ప్రసాద్ తదితరుల్ని సత్కరించారు. వయోజన విద్య ఉపసంచాలకులు హాజీ బేగ్ మాట్లాడుతూ వయోజన విద్యకు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.


హెచ్‌ఎం తీర్థావతిని సత్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న లారీ: మహిళ మృతి

పీతలావ(కృత్తివెన్ను), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందగా.. భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. కృత్తివెన్ను ఎస్సై ఎ.పైడిబాబు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని పీతలావ గ్రామానికి చెందిన వట్టికూటి ఆదినారాయణ వ్యవసాయం చేస్తుంటారు. శనివారం భార్య అనంతలక్ష్మి(57)తో కలిసి ద్విచక్ర వాహనంపై బంటుమిల్లిలోని బంధువుల ఇంటికి వెళ్లారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో తిరిగి వస్తుండగా కృత్తివెన్ను ప్రధాన కూడలిలో వెనక నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరినీ మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అనంతలక్ష్మి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆదినారాయణకు చికిత్స కొనసాగుతోంది. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

పొంచి ఉన్న ప్రమాదం



మచిలీపట్నం బైపాస్ రోడ్డులో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. మూడు స్తంభాల సెంటర్ నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ రింగ్ సెంటర్‌కు వచ్చే మార్గంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదురుగా పెద్ద గుంత ఏర్పడింది. ఏమరుపాటుగా వచ్చే వాహనదారులు గుంతలో నుంచే వెళ్లే క్రమంలో నియంత్రణ కోల్పోయి కింద పడుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి గుంత పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, భాస్కరపురం(మచిలీపట్నం)

ఆర్డీవో బాధ్యతల స్వీకరణ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: మచిలీపట్నం ఆర్డీవోగా కె.స్వాతి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా బందరు ఆర్డీవో వాణిని బదిలీ చేసి ఆమె స్థానంలో స్వాతిని నియమించిన విషయం తెలిసిందే. ఆర్డీవో కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించిన స్వాతికి కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె కలెక్టర్ డీకే బాలాజీని మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ పరమైన సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారం విషయంలో తగు చొరవ తీసుకోవాలని కలెక్టర్ ఆర్డీవోకు సూచించారు.

వెండి కుందుల బహూకరణ

పెడన, న్యూస్‌టుడే: స్థానిక బ్రహ్మపురం శ్రీరామలింగ సమేత చౌడేశ్వరీ దేవి దేవస్థానానికి ఇరువురు భక్తులు వెండి దీపారాధన కుందులు వేర్వేరుగా బహూకరించారు. పెడనకు చెందిన యర్రా నాగమల్లయ్య, జానకి దంపతులతో పాటు కొసనం హేమకుమార్, నాగలక్ష్మీలు రెండు జతల కుందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు ఆప్రాంత ప్రముఖులు పాల్గొన్నారు. దాతలను పలువురు అభినందించారు.

పరిశుభ్రతపై అవగాహన అవసరం

మచిలీపట్నం(గొడుగుపేట): పరిశుభ్రతపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించుకోవాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మహ్మద్ ఆసీఫ్ హుస్సేన్ అన్నారు. శనివారం పాఠశాలలో బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేజీల బరువు ఉన్న పుస్తకాల సంచులు మోస్తూ పాఠశాలలకు వస్తున్నారని అన్నారు. ప్రాథమిక విద్యార్థులు ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. హెచ్‌ఎం గ్లోరీ స్వరూపారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యం

పెడన, న్యూస్‌టుడే: కృష్ణా, గుంటూరు నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి వైకాపా తరపున పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ నేత గౌతంరెడ్డి పేర్కొన్నారు. పెడనలో శనివారం పర్యటించిన ఆయన ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఉప్పాల రాము కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. తెదేపా కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన వైఫల్యాలతో సాగిందన్నారు. ఈ సమావేశంలో ఉప్పాల రాము, సంగా మధుసూదనరావు, మైలా రత్నకుమారి, కొండవీటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు. తొలుత పట్టభద్రుల ఓట్ల చేరికలపై పార్టీ నేతలతో గౌతం రెడ్డి సమీక్షించారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి జి.గీతాబాయి అన్నారు. నగరంలో డీఎంహెచ్‌వో కార్యాలయంలో పీహెచ్‌సీవో వైద్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ క్షయ, కుష్ఠు వ్యాధుల రహిత జిల్లాగా చేసేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా రూ.500 చొప్పున ఆరునెలలు అందించడంతోపాటు మందులు కూడా ఉచితంగా అందిస్తున్నామన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.లక్ష విరాళం



విరాళం చెక్కును ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు అందజేస్తున్న దాత శివశంకరరావు

పెనమలూరు, కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: వరద బాధితులను ఆదుకోవాలంటూ కంకిపాడు మండలం వేల్పూరుకు చెందిన కానూరు శివశంకరరావు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.లక్ష అందజేశారు. ఈ మేరకు చెక్కును ఆయన శనివారం ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు ఆయన కార్యాలయంలో అందజేశారు. వేల్పూరు గ్రామస్థులు పాల్గొన్నారు.

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

ఉత్సాహంగా సామూహిక సీమంతాలు

ఈడుపుగల్లు (కంకిపాడు): ఈడుపుగల్లు పంచాయతీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూపర్‌వైజర్ అన్నామణి అవగాహన కల్పించారు. సర్పంచి పి.ఇందిర, టీఎన్‌టీయూసీ ప్రతినిధి బొప్పన నీరజ, అంగన్‌వాడీ కార్యకర్తలు సుందరమణి, షేక్ బాజాన్మ, డి.సునీత, షేక్ మీరాబీ, వసంతకుమారి, రామలక్ష్మి పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మురుగుతో ముప్పు తిప్పలు

ఉయ్యూరు, న్యూస్‌టుడే

ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రధాన, అంతర్గత డ్రెయిన్లు లేక మురుగు రోడ్లపైనే నిలుస్తోంది. చాలా అంతర్గత రహదారుల్లోని మురుగు డ్రెయిన్లలో మురుగు ముందుకు కదలక అధ్వానంగా తయారైంది. ఫలితంగా ఆ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువై ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా అంతర్గత డ్రెయిన్లకు ఔట్‌లెట్‌లు లేకపోవడంతో మురుగు ముందుకు వెళ్లని పరిస్థితి నెలకొంది. తోట్లవల్లూరు రోడ్డులో ప్రధాన ఔట్‌లెట్ లేకపోవడంతో రోడ్లపై పేరుకుపోయింది. ఆ రహదారిపై ప్రయాణించే ప్రజలకు చాలా అసౌకర్యంగా ఉంది. ఇక్కడ డ్రెయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలున్నా ఇంకా పని ప్రారంభించలేదు. రాజర్షినగర్, చాంద్‌నగర్, శ్రీలంకకాలనీ ప్రాంతాల్లో మురుగు ముందుకు వెళ్లడం లేదు. వీధి చివరన పంట పొలాలు, ఖాళీ ప్లాటులో చేరుతోంది. అక్కడి రైతులు, ప్లాటు యజమానులు గగ్గోలు పెడుతున్నారు. మినీ బైపాస్‌రోడ్డులోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దోమలు అధికమయ్యాయి. నగర పంచాయతీ తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



తోట్లవల్లూరు రోడ్డులో ప్రధాన రహదారిపైనే పేరుకుపోయిన మురుగు



రాజర్షి నగర్‌లో అధ్వానంగా డ్రెయిన్

రోడ్డు ఇలా.. రాకపోకలు ఎలా?

అధ్వానంగా తాడిగడప యనమలకుదురు మార్గం

తాడిగడప, కానూరు, న్యూస్‌టుడే

తాడిగడప, యనమలకుదురు రహదారి అధ్వానంగా మారింది. ఈ రోడ్డులో ప్రమాదకర గుంతలు ఏర్పడ్డాయి. కంకర పైకిలేచి వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోలు బంకు ఎదురుగా, శివం అపార్ట్‌మెంటు ఎదురుగా, కూడళ్లలో రోడ్డు మరీ గోతులమయంగా మారింది. అనేక అపార్టుమెంట్లతోపాటు, ఇళ్లనిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డులో నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. అటువంటి ఈ మార్గంలో ప్రయాణం వారికి నరకప్రాయంగా మారింది. పలువురు వాహనదారులు పడిపోయి ప్రమాదాల బారిన పడిన ఘటనలూ ఉన్నాయి. దాదాపు ఆరు ప్రాంతాల్లో రోడ్డు కోతకు గురైంది. ఎంతో మందికి ఉపయోగపడే ఈ రోడ్డు పరిస్థితి ఇలా ఉండటం పట్ల ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అలానే ఎంతో మంది ప్రయాణాలు సాగించే ఈ రోడ్డులో వీధి దీపాలు కూడా అన్ని ప్రాంతాల్లో అందుబాటులో లేవు. రాత్రి సమయాల్లో ఈ రోడ్డులో చీకటిలోనే ప్రయాణాలు చేయాల్సి వస్తుందని ఫిర్యాదు చేస్తున్నారు. తాడిగడప పురపాలిక సంఘం కమిషనర్ స్పందించి వెంటనే ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించడంతో పాటు, వీధిదీపాలు ఏర్పాటు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.





గుంతలతో తాడిగడప యనమలకుదురు డొంక రోడ్డు

వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సమస్యలు

రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు

సాయిపురం(ఉయ్యూరు గ్రామీణం): ఎంతో చరిత్ర గల సాయిపురం గ్రామాన్ని వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా శనివారం సాయిపురంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామానికి వచ్చే ముఖ్య రహదారులు, అంతర్గత వీధులు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు అసౌకర్యంగా ఉన్నాయని తెలిపారు. గ్రామంలో రూ.40 లక్షల నిధులతో అంతర్గత, డ్రెయిన్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. సర్పంచి జానీపాషా, తెదేపా మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల వైపు న్యాయం, ధర్మం ఉన్నాయి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా వేసిన రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టు తోసిపుచ్చడంపై మాదిగ ఉద్యోగుల సమాఖ్య కృష్ణా జిల్లా విభాగం హర్షం వ్యక్తం చేసింది. ఉయ్యూరులో శనివారం ఏర్పాటైన మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమావేశంలో సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బొకినాల కృష్ణ మాట్లాడుతూ మాదిగ ఉప కులాల వైపు న్యాయం, ధర్మం నిలిచి ఉన్నాయని మరోసారి నిరూపితమైందన్నారు. సమాఖ్య ప్రతినిధులు చాట్లగడ్డ గువేర, ఎం.ఫికోల్, ఈడ్పుగంటి రాజా, గాలీబు తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యూరు శివాలయంలో శ్రీ గజలక్ష్మీదేవి అలంకరణ



ఉయ్యూరు : విజయదుర్గా ఆలయంలో అన్నపూర్ణాదేవిగా



ఉయ్యూరు గ్రామీణం: పెద ఓగిరాలలో



కంకిపాడు గ్రామీణం: ఉప్పులూరులో



తాడిగడప రామాలయంలో అన్నపూర్ణాదేవిగా



కంకిపాడు శివాలయంలో

శుభకరీ.. మాతాన్నపూర్ణేశ్వరీ!

న్యూస్‌టుడే బృందం: పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పలు ఆలయాల్లో అమ్మవార్లను, మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను రోజుకో రూపంలో అలంకరిస్తున్నారు. శనివారం అన్నపూర్ణాదేవిగా, గజలక్ష్మీదేవిగా అమ్మవారు భక్తులను అనుగ్రహించారు.



పోరంకి కరణంగారితోటలో లక్ష్మీనరసింహస్వామికి పూజలు



రామవరప్పాడులోని పేరంటాలమ్మ..



రంగన్నగూడెంలో మండపం వద్ద..



చిక్కవరంలో మంగళగౌరీ దేవి



ముస్తాబాద దుర్గామాత ఆలయంలో..



ప్రొద్దుటూరు శివారు గాయత్రీ విహార్‌లో..



యనమలకుదురులో చంద్రఘంటాదేవిగా

ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్లకు సత్కారం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్‌గా శనివారం పదవీ ప్రమాణ స్వీకారం చేసిన కొనకళ్ల నారాయణకు గన్నవరం నియోజకవర్గానికి చెందిన పలువురు తెదేపా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నాయకత్వంలో తరలివెళ్లిన నాయకులంతా కొనకళ్లకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, మూల్పూరి కల్యాణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నారాయణను అభినందిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ, ఆళ్ల గోపాలకృష్ణ

'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులోని విజయ మహిళా ఫార్మసీ కళాశాలలో 2024వ సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా జెఎన్‌టీయూ(కె) అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ బి.బాలకృష్ణ, ప్రొఫెసర్ భవాని ప్రసాద్‌లు హాజరై పట్టాలు అందజేశారు. ప్రిన్సిపల్ కె.పద్మలత, ఎస్‌ఆర్‌కె కళాశాల ప్రిన్సిపల్ ఎం.ఏకాంబరం నాయుడు, వైస్ ప్రిన్సిపల్ రాఘవ లక్ష్మి, విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

'పంచాయతీకి ఆపాదించడం సరికాదు'

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం ముస్తాబాదలో ప్రైవేట్ పాఠశాల, నివాసితుల సరిహద్దు వివాదాన్ని పంచాయతీకి ఆపాదించడం సరికాదని సర్పంచి వేము రాధాకృష్ణ, కార్యదర్శి కలపాల లక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. వేము విజయ్ అనే వ్యక్తి సర్పంచి సహాయకుడిగానే పరిచయం అని.. ఒత్తిళ్లకు లొంగలేదని కొందరు ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు వేసిన రోడ్డుకు రూ.5లక్షల బిల్లు అయినట్లు అసత్య ఆరోపణలు చేస్తున్నట్లు కార్యదర్శి పేర్కొన్నారు.

ఉపాధ్యాయులు.. సామాజిక సేవకులు

కంకిపాడు, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులు వృత్తికే పరిమితం కాకుండా సామాజిక సేవా దృక్పథంతో విధులు నిర్వహించాలని లయన్స్ క్లబ్ ప్రతినిధులు సూచించారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కంకిపాడులోని పావన్‌గాయత్రి మందిరంలో శనివారం రాత్రి ఆదర్శ ఉపాధ్యాయులను సన్మానించారు. సన్మాన గ్రహీతల్లో విశ్రాంత అధ్యాపకులు వై.వి.నారాయణరావు, అకలంకం అనిల్‌కుమార్, విశ్రాంత, ప్రస్తుత ఉపాధ్యాయులు కొండేటి సరళ కుమారి, పర్వతనేని వెంకటశ్రీనివాస్, కంతేటి అలివేలు మంగమ్మ, గుంటూరు గీతాగాయత్రి, తాడికొండ రాజ్యలక్ష్మి, కాకుళ్ల సుగుణకుమారి, పరుచూరి లక్ష్మీమనోహరం, ఎం.వి.శివకుమారి ఉన్నారు. లయన్స్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు, వి.శివరామకృష్ణ, కె.ఎన్.మల్లేశ్వరరావు, కోమటి భారతి, ఎం.వి.సత్యనారాయణాచార్యులు, బండి జ్యోతి, మద్దుల గోవిందరావు చవట శంకరరావు, మద్దల యుగంధర్, నల్లజీరు నిహార్, కంకిపాడు మండల పరిషత్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఇంటూరి నాగేశ్వరరావు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక కన్యకాపరమేశ్వరి మందిరంలో నంది పురస్కార గ్రహీత, విశ్రాంత చిత్రలేఖన ఉపాధ్యాయుడు అడపాల ఉమామహేశ్వరరావును సన్మానించారు. సంధ్య కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. సంఘ ప్రతినిధులు ఆర్.సుబ్బారావు, ఎం.నాగేశ్వరరావు, పి.ఎస్.ఆర్.ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



పర్వతనేని వెంకటశ్రీనివాస్‌ను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ప్రకటన

మా క్లయింటు ASTRAGEN INDIA PRIVATE LIMITED, Ashok Nagar, Vijayawada, వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు దిగువ షెడ్యూలు ఐటం నెం.1 & 2 దాఖల ఆస్తిని పోరంకి, సీతాపురం కాలనీవాస్తవ్యులు వయిట్ల రామచంద్రరావు గారి భార్య శ్రీమతి వయిట్ల అనంత లక్ష్మి సూర్య సత్యవాణిగారి నుండి క్రయం పొందుటకు ఖరారు పడియున్నారు. షెడ్యూలు దాఖల ఐటం నెం. 1 & 2 దాఖల ఆస్తులను వయిట్ల అనంత లక్ష్మి సూర్య సత్యవాణి గారు కూనిరెడ్డి రవిశంకర్ గారి నుండి ది. 25-03-2013 తేదీన డాక్యుమెంట్ నెం. 2442/2013 మరియు 2443/2013గా కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు నందు రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజుల ద్వారా విడివిడిగా క్రయం పొందియున్నారని, షెడ్యూలు దాఖలఐటం నెం.1 దాఖలఆస్తి కూనిరెడ్డి రవిశంకర్ గారికి వారి జనక తండ్రి గారైన పల్లి పాండురంగారావు గారు ది. 07-06-1985 వ తేదీన డాక్యుమెంట్ నెం.1015/1985 గా కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు నందు రిజిస్టర్ కాబడిన దఖలు దస్తావేజు ద్వారా సంక్రమించియున్నదనియు మరియు ఐటం నెం. 2 దాఖల ఆస్తిని కూనిరెడ్డి రవిశంకర్ గారికి వారి దత్తత తండ్రిగారైన కూనిరెడ్డి అప్పలస్వామి గారు ది. 14-04-1977వ తేదీన, డాక్యుమెంట్ నెం. 387/1977 గా కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు నందు రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు ద్వారా క్రయం పొందియున్నారని, కూనిరెడ్డి రవిశంకర్ గారికి వారి దత్తత తండ్రిగారైన కూనిరెడ్డి అప్పలస్వామి గారు ది. 19-11-2005 వ తేదీన ఇంటస్టేట్ గా మరణించి యున్నారని మరియు అప్పలస్వామి గారి భార్య వారి కంటె ముందుగానే మరణించి యున్నారనియు, వారి ఇరువురి మరణానంతరం ఐటం నెం.2 దాఖలఆస్తి రవిశంకర్ గారికి సంక్రమించి యున్నదనియు దరిమిలా సదరు రవిశంకర్ గారి షెడ్యూలు ఆస్తులను శ్రీమతి వయిట్ల అనంత లక్ష్మి సూర్య సత్యవాణిగారికి పై తెలిపిన దస్తావేజుల ద్వారా విక్రయించియున్నారనియు, షెడ్యూలు ఆస్తులను వయిట్ల అనంత లక్ష్మి సూర్య సత్యవాణి గారి స్వాధీన హక్కుభుక్తములలో ఉండియున్నవని, షెడ్యూలు ఆస్తిని ఆమె HDFC బ్యాంక్ వారికి హామీగా ఉంచి వయిట్ల ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుమీద ఋణసదుపాయం పొందియున్నారని, వయిట్ల ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గా కొంత కాలం యీ స్థలంలో వ్యాపార కార్యక్రమములు నిర్వహించినారని, షెడ్యూలు ఆస్తిపై సదరు తనఖా బాకీ తప్ప వేరే ఏ విధమైన తనఖాలు కానీ, భాగలబ్ధి తగాదాలు గాని, కోర్టు జప్తులు గాని లేవని నమ్మించి సదరు తనఖా బాకీని తీర్మానించిమా క్లయింటుకు విక్రయించబోవుచున్నారు. కావున షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనను ఏవైనా హక్కులుగాని, క్లయిములు గాని ఉన్నయెడల, ఈ ప్రకటన తేదీనుండి 15దినములలోపు మాకు వ్రాతపూర్వకముగా, రిజిస్టర్ పోస్ట్ ద్వారా తెలియజేయగలరు. లేనిచో తదుపరి వచ్చు క్లయిములుగాని, అభ్యంతరములు గాని చట్టరీత్యా చెల్లనేరవు మరియు మా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు: ఐటం నెం.1: కృష్ణా జిల్లా కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ వారి ఇలాకా, ఈడుపుగల్లు గ్రామం తాలూకు రీసర్వే నెం. 312/3 దాఖల య. 0-60 సెంట్లు స్థిరాస్తిశేరిభూమికి **హద్దులు: తూర్పు:** లింగమనేని రమేష్ గారి తాలూకు భూమి, **దక్షిణం:** లింగమనేని రమేష్ గారి తాలూకు భూమి, **పడమర:** వయిట్ల అనంత లక్ష్మి సూర్య సత్యవాణి గారి ఈ సర్వే నెంబర్ దాఖలఐటం నెం.2 య.0-60 సెంట్ల భూమి, **ఉత్తరం:** సిమెంటు డొంకరోడ్డు.

ఐటం నెం.2: డిటో పై తెలిపిన సర్వే నెంబర్ దాఖలా య. 0-60 సెంట్లు స్థిరాస్తి శేరి భూమికి **హద్దులు: తూర్పు:** వయిట్ల అనంత లక్ష్మీ సూర్య సత్యవాణి గారి ఈ సర్వే నెంబర్ దాఖల ఐటం నెం. 1య. 0-60 సెంట్ల భూమి, **దక్షిణం:** లింగమనేని రమేష్ గారి తాలూకు భూమి, **పడమర:** కామినేని కనకదుర్గ గారి భూమి, **ఉత్తరం:** సిమెంటు డొంకరోడ్డు.

పైన పేర్కొనబడిన ఐటం నెం.1 & 2 కలిపి మొత్తం య. 1-20 సెంట్లు స్థిరాస్తి శేరిభూమి.

ఇట్లు: D.P. రామక్రిష్ణ, B. రామారావు, D. పృథ్వీ, న్యాయవాదులు,

#59-5-2, ఐ. టీ. ఐ. బస్ స్టాప్ లైన్, అశోక్ నగర్, విజయవాడ - 10, ✆ 9849082858

→ తాళం పగలగొట్టి చోరీ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బొమ్ములూరులో శనివారం పట్టపగలు చోరీ జరిగింది. చల్లారి మురళీ అనే వ్యక్తి ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి గన్నవరం పని మీద వెళ్లారు. సాయంత్రం 4 గంటల సమయంలో వీరి ఇంటికి తిరిగి రాగా, తలుపులు తీసి ఉన్నాయి. లోపలకు వెళ్లి చూడగా బీరువాలోని 4 కాసుల బంగారు నగలు కనిపించలేదు. దీంతో బాధితుడు హనుమాన్ జంక్షన్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై జనార్దన్ నేతృత్వంలోని బృందం ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టింది.

→ పంచాయతీ కార్యదర్శుల బాధ్యతల స్వీకరణ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. బాపులపాడు కార్యదర్శి సీహెచ్ ప్రసాద్ కేసరపల్లికు వెళ్లగా.. ఆ స్థానంలో తోట్లవల్లూరు మండలం గరికపర్రు కార్యదర్శి బి.శేషపూర్ణేశ్వరి, కానుమోలు కార్యదర్శి ఉమామహేశ్వరరావు అల్లాపురానికి వెళ్లగా, అక్కడ పెనమకూరులో పనిచేస్తున్న సుభాష్‌కుమార్‌ను నియమించారు. కాకులపాడు కార్యదర్శి బుల్లి వీరన్న తూర్పు గోదావరి జిల్లాకు ఎ.సీతారాంపురం కార్యదర్శి డి.తావీర్యాను వల్లూరుపాలెంకు బదిలీ చేయగా, వీరి స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు. బాపులపాడు కార్యదర్శిగా శేషపూర్ణేశ్వరి శనివారం బాధ్యతలు స్వీకరించారు.

→ ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

కంకిపాడు, న్యూస్‌టుడే : జ్వరాలు, అంటువ్యాధుల వ్యాప్తిని దృష్టిలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని మలేరియా నివారణ యూనిట్ అధికారి జి.శ్రీనివాసరావు తెలిపారు. కంకిపాడులో దోమల నివారణ మందు, బ్లీచింగ్ పొడి చల్లడంతోపాలు మురుగు నీరు తొలగిస్తున్నామని కార్యదర్శి సాంబశివరావు చెప్పారు. గ్రామస్థులు సహకరించి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు.

→ ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పీసీసీ చీఫ్ షర్మిల నేతృత్వంలో ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా పోరాటం సాగిస్తామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నండూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బాపులపాడు మండలంలో పార్టీకి పూర్వ వైభవం తెచ్చేలా కృషి చేస్తామన్నారు. శనివారం మల్లవల్లిలో ఆయన విలేఖర్లతో మాట్లాడారు.

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ

కానూరు, న్యూస్‌టుడే : పీవీపీ సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగం చివరి సంవత్సరం విద్యార్థులు టీబీ దేవశ్వర్ సాయిసింగ్, జి. ఆంజనేయులుప్రసాద్‌లు ఐసీఐ ఆర్డీసీ మిక్స్ డిజైన్ క్యూబ్ టెస్టు పోటీల్లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు తెలిపారు. శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చెన్నైలో ఈ నెల 4న అన్నా విశ్వవిద్యాలయంలో పోటీలు జరగాయన్నారు. విద్యార్థులను సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, సివిల్ విభాగాధిపతి వెంగల జగదీష్, తదితరులు అభినందించారు.



ప్రథమ స్థానంలో నిలిచిన పీవీపీసిద్ధార్థ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు

లయన్స్‌కు రూ.85 వేల విరాళం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: వివిధ సేవా కార్యక్రమాలకు గాను లయన్స్ అంతర్జాతీయ సంస్థకు లయన్స్ జోన్-1 ఛైర్ పర్సన్ ఎం.డి.ఇస్మాయిల్ రూ.85,500 చెక్కును క్లబ్ జిల్లా గవర్నరు గద్దె శేషగిరికి అందించారు. శనివారం విజయవాడలో జరిగిన లయన్స్ జోన్ మీట్ కార్యక్రమంలో ప్రతినిధుల సమక్షంలో చెక్కును అందించారు. లయన్స్ జిల్లా క్యాబినెట్ డిప్యూటీ కార్యదర్శి నూకల సాంబశివరావు హాజరయ్యారు.



చెక్కు అందిస్తున్న లయన్స్ జోన్ ఛైర్‌పర్సన్ ఎం.డి.ఇస్మాయిల్

భవానీ భక్తుల కోసం ప్రత్యేక శిబిరం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: భవానీ దీక్ష విరమణ కోసం సుదూర ప్రాంతాల నుంచి కాలినడకన విజయవాడ ఇంద్రకీలాద్రికి వెళుతున్న భక్తుల సౌకర్యార్థం బొమ్ములూరు వద్ద పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఇక్కడ అల్పాహారం, భోజనం అందించడంతో పాటు వసతి, వైద్య సేవలందేలా సౌకర్యాలు కల్పించారు. గత 15 ఏళ్లుగా శిబిరం ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమని పలువురు దీక్షధారులు పేర్కొన్నారు. శనివారం భవానీ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సతీష్‌కుమార్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు.



దీక్షధారులతో కలిసి పూజలు నిర్వహిస్తున్న సతీష్‌కుమార్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

గుడివాడ బ్రాంచ్, కృష్ణా జిల్లా

సంక్షిప్త డిమాండు నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

(I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) శ్రీ కొట్నాల హరి నారాయణ, తండ్రి : శ్రీనివాసు, డి.నెం.5-90, మెయిన్ రోడ్, పులుగుర్త గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా-533261 2) శ్రీ కొట్నాల శ్రీనివాసు, తండ్రి : కొట్నాల సత్యనారాయణ మూర్తి, డి.నెం.5-90, మెయిన్ రోడ్, పులుగుర్త గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533261

(II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం : హౌసింగ్ లోన్ ఖాతా నెం.: 42177496208, సురక్ష లోన్ ఖాతా నెం.: 42178166154

(III) చెల్లించవలసిన బాకీ మొత్తము : హౌసింగ్ లోన్ కు చెంది 1,07,70,237/- + సురక్ష లోన్ కు చెంది రూ.1,94,382/- అనగా మొత్తం ది.20.09.2024 నాటికి రూ.1,09,64,619/- (అక్షరాలా ఒక కోటి తొమ్మిది లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు కాస్ట్స్, ఛార్జీలు, ఇతరములైన ఖర్చులు మొదలగునవి.

(IV) ఎన్‌పిఏ తేది : 12.08.2024 డిమాండ్ నోటీసు తేది : 20.09.2024

(V) స్థిరాస్తి వివరములు : రిజిష్టర్డు అమ్మకం డీడ్ డాక్యుమెంట్ నెం.8846/2023, తేది.16-08-2023 ప్రకారం : యన్‌టీఆర్ జిల్లా, సున్న సబ్ రిజిస్ట్రీ, విజయవాడ రూరల్ మండలం, ఫిర్యాది నైనవరం గ్రామం వద్ద ఆర్.యస్.నెం.67, డి.నెం.3-178, అసెస్‌మెంట్ నెం.678తో 549 చ.గ.లు విస్తీర్ణం గల స్థలములోని ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనము యావదాస్థి శ్రీ కొట్నాల హరి నారాయణ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ఆలూరి నాగేశ్వరరావు గారి ప్రతినిధుల ఆస్థి, **దక్షిణం:** బట్టా సోమయ్య గారి ఆస్థి, **పడమర :** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం :** హోటల్ సలీమ్, షేక్ జమాల్ అహ్మద్ & చప్పిడి బాగయ్య గార్ల ఆస్థి.

పైన చెప్పబడిన ఋణగ్రహీత/హామీదారులు **భారతీయ స్టేట్ బ్యాంక్, గుడివాడ బ్రాంచ్, కృష్ణా జిల్లా** వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణగ్రహీతలు / హామీదారులు ఋణము యొక్క నియమ, నిబంధనలను అనుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున/తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు/హామీదారుల సంతకములు సరిగా లేనందున పత్రికా ముఖంగా మీకు మరలా నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత/హామీదారు పైన పేర్కొన్న మొత్తములను ఇప్పటి నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీపై **SARFAESI** చట్టం, 2002లోని నిబంధనలు అమలు చేసేందుకు, చర్యలు చేపట్టుటకు సెక్యూర్డు క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు.

ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండా ఇవి జారీచేయడమైనది.

తేది : 05.10.2024 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : గుడివాడ భారతీయ స్టేట్ బ్యాంక్

ఆర్టీసీ ఛైర్మన్‌కు సన్మానం

మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు ఆర్టీసీ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సత్కరించి అభినందనలు తెలిపారు. - న్యూస్‌టుడే, గుడివాడ గ్రామీణం


కొనకళ్లను అభినందిస్తున్న వెనిగండ్ల రాము

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

ఉచిత గ్రంథాలయం ప్రారంభం

పమిడిముక్కల, న్యూస్‌టుడే: జన్మభూమి రుణం తీర్చుకునేందుకు పమిడిముక్కలలో ప్రత్యేక భవనం నిర్మించి ఉచిత గ్రంథాలయం ప్రారంభిస్తున్నామని విశ్రాంత ఆచార్యులు కావూరి సూర్యప్రకాశరావు తెలిపారు. తన తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన 'కావూరి వలపతిరావు స్మారక గ్రంథాలయాన్ని' స్థానిక పారిశ్రామికవేత్త [illegible] నాగేశ్వరరావు, కొనకటి సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. [illegible] కళాశాల డీన్‌గా పనిచేసిన కావూరి తాను చదువుకున్న రోజుల్లో ఇక్కడ గ్రంథాలయం లేక అనేక ఇబ్బందులు పడేవారమని, ఇప్పుడా సమస్య తీర్చేందుకే తమ కుటుంబ ట్రస్టు తరఫున గ్రంథాలయం ఏర్పాటు చేశామన్నారు.

అంతరాయం లేని విద్యుత్తు సరఫరాకు కృషి

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలు, రైతులకు అంతరాయం లేని విద్యుత్తు సరఫరాకు అధికారులు కృషి చేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. కొత్తగా బదిలీపై వచ్చిన విద్యుత్తు శాఖ అధికారులు స్థానిక ప్రజావేదికలో ఎమ్మెల్యే రామును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నాణ్యమైన విద్యుత్తు అందించి ఎక్కడ సమస్యలు ఉత్పన్నమైనా వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇటీవల వరదలకు పాడైన విద్యుత్తు లైన్లను తక్షణం సరిచేయాలని, సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు శాఖ ఎస్‌ఈ సత్యానందం, డీఈ జి.బి.శ్రీనివాసరావు, ఏడీ గోరంట్ల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జపమాల మాత ఉత్సవాలు

కురుమద్దాలి(పామర్రు గ్రామీణం), న్యూస్‌టుడే: కురుమద్దాలి ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో శనివారం జపమాల మాత ఉత్సవాన్ని క్రైస్తవ విశ్వాసులు ఘనంగా నిర్వహించారు. ఫాదర్ ఎం.ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కుటుంబాల వారీగా జపమాల ప్రార్థనలు నిర్వహించి అనంతరం మరియతల్లి తేరు ఊరేగించారు. అనంతరం దివ్యపూజాబలి అనంతరం విజయవాడకు చెందిన ఫాదర్ బి.జాన్‌పీటర్ వాక్యపరిచర్య చేశారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పాల్గొని మరియతల్లి ప్రతిమను మోశారు. సాయంత్రం మచిలీపట్నంకి చెందిన ఫాదర్ ఆర్. విజయ్ వాక్యపరిచర్య చేశారు. తెదేపా గ్రామ అధ్యక్షుడు కొసరాజు వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు కుదురవల్లి ప్రవీణ్‌చంద్ర, తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, చాట్ల రమేష్, పరసా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


మరియ ప్రతిమ మోస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

ఆస్పత్రి పక్కనే సామాజిక మరుగుదొడ్లు

దుర్వాసనతో రోగులు, సిబ్బందికి ఇబ్బందులు

న్యూస్‌టుడే, నాగాయలంక

స్థానిక ప్రధాన రహదారి పక్కన గల ఆరోగ్య ఉప కేంద్రానికి ఆనుకొని ఉన్న మరుగుదొడ్ల నుంచి వెలువడే దుర్వాసనతో ఇబ్బంది పడుతూ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఆ భవనం పక్కనే పంచాయతీ పాలకవర్గం సామాజిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడమే దీనికి ప్రధాన కారణం. మరుగుదొడ్లకు వచ్చే ప్రజలు తమ వాహనాలను ఆరోగ్య కేంద్రం ఎదుట నిలిపి తమ పనులు ముగించుకుంటున్నారు. మరోవైపు మరుగుదొడ్ల నుంచి వచ్చే దుర్వాసన వల్ల ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బందికి, రోగులకు తీవ్ర అసౌకర్యంగా ఉంటోంది. గతంలో దాతలు ఇచ్చిన భవనంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 15 సంవత్సరాల కిందట మరో ప్రదేశంలోని కొత్త భవనంలోకి తరలించారు. అప్పటి నుంచి ఆ భవనంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని మలిచి విధులు నిర్వహిస్తున్నారు. అందులోని కొంత భాగాన్ని సామాజిక మరుగుదొడ్లకు కేటాయించారు. కాలక్రమేణ ఆ భవనం శిథిలమైపోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా కారిపోతూ గదుల్లో నీరు చేరి చిత్తడిగా మారడంతోపాటు ఆరోగ్య ఉపకరణాలు, మందులు తడిచిపోతున్నాయని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా వైద్యాధికారులు స్పందించి ఉప కేంద్రాన్ని మార్చడమో లేదా మరమ్మతులు చేపట్టడమో చేయాలని సిబ్బందితోపాటు ప్రజలు కోరుతున్నారు.


ఒకే భవనంలో ఆరోగ్య ఉప కేంద్రం, సామాజిక మరుగుదొడ్లు


శిథిలావస్థలో ఆరోగ్య ఉపకేంద్రం లోపలి భాగం

రాజరాజేశ్వరి అమ్మవారికి ఆభరణం అందజేత

అవనిగడ్డ, న్యూస్‌టుడే: శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సీనియర్ న్యాయవాది వల్లభనేని రామారావు, కృష్ణకుమారి దంపతులు స్థానిక రాజరాజేశ్వరీ సమేత రాజశేఖరస్వామి ఆలయంలో అమ్మవారికి రూ.1,12,900 విలువైన సుమారు 16 గ్రాముల బంగారు ఆభరణాన్ని సమర్పించారు. శనివారం ఉదయం ఆలయంలో కొనసాగుతున్న పూజా కార్యక్రమాల్లో ఆభరణాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరావుకు అందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ సింహాద్రి రామారావు, అర్చకులు మంతెన శేఖర్, పవన్‌కుమార్ శర్మ పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు ఉత్తమ సేవలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో ఏపీఎస్‌ఆర్టీసీ ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందిస్తుందని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం విజయవాడలో ఏపీఎస్‌ఆర్టీసీ నూతన ఛైర్మన్‌గా మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు ప్రమాణస్వీకార కార్యక్రమానికి అవనిగడ్డ నుంచి తెదేపా నాయకులు బయలుదేరి వెళ్లారు. మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, నాగాయలంక మండల తెదేపా అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, పలువురు తెదేపా నాయకులు, తెలుగు యువత నాయకులు తరలివెళ్లారు.

'నిర్లక్ష్య ధోరణిలో డ్రెయినేజీ అధికారులు'

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలంలో డ్రైనేజీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మంగళాపురం సర్పంచి డొక్కు నాగేశరరావు విమర్శించారు. శనివారం చల్లపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కోట విజయరాధిక అధ్యక్షతన జరిగింది. డ్రైనేజీశాఖ అధికారులు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి గైర్హజరు కావడంతో సర్పంచి నాగేశ్వరరావు మండిపడ్డారు. అధికారులు నిర్లక్ష్య వైఖరి కారణంగా మంగళాపురం గ్రామంలో వందల ఎకరాల భూముల్లో పంటపొలాలు భారీవర్షాలకు ముంపునకు గురైనట్లు తెలిపారు. 9/2 కాల్వకు మూడేళ్లుగా విడుదలైన నిధుల వివరాలు, కాల్వగట్ల పాటల డబ్బులు ఏం చేశారో చెప్పాలని సమావేశంలో అడిగారు.

★ ఎంపీడీవో ఎ.వి.రమణ మాట్లాడుతూ.. మండల పరిషత్ సమావేశానికి అధికారులందరూ హాజరుకావాలని, 10రోజుల వ్యవధి ముందుగానే సమావేశానికి హాజరు కావాలని నోటీసు అందించామని చెప్పారు. హాజరు కాకపోవడం సరికాదన్నారు. సమావేశంలో ఎంపీపీ కోట విజయరాధిక, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, మోపిదేవి ద్వారకానాథ్, మండలస్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

8న కురుమద్దాలిలో ఉద్యోగ మేళా


పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పామర్రు మండలం కురుమద్దాలిలో ఈ నెల 8న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని ఉపాధి కల్పన జిల్లా అధికారి డి. విక్టర్‌బాబు, నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి డాక్టర్ పి. నరేష్ సంయుక్తంగా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీఎస్ఎస్‌డీసీ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డీఆర్‌డీఏ, సీడాప్ సంయుక్తాధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు అందించేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కురుమద్దాలిలోని గ్రామీణ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని వేదికగా చేశామన్నారు. ఈ మేళాలో టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.మార్ట్, ఇన్నోవ్ సోర్స్ ప్రైవేట్ లిమిటెడ్, నవతా రోడ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుంచి 35 సంవత్సరాల్లోపు వారు అర్హులు. ఎంపికైన వారికి నెలకు రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తారన్నారు. అర్హత, ఆసక్తి గల వారు 80743 70846 నంబర్లో సంప్రదించవచ్చన్నారు

అధికారుల బాధ్యతల స్వీకరణ

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ ఎంపీడీవోగా జె. విమదేవి శనివారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఉయ్యూరు నుంచి ఆమె బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన సుధాప్రవీణ్ కోడూరు మండలానికి బదిలీ అయ్యారు. ఆమెను మండల పరిషత్తు అధికారులు, సిబ్బంది అభినందించారు.


మొవ్వ ఎంపీడీవో విమదేవిని అభినందిస్తున్న అధికారులు, సిబ్బంది

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : తోట్లవల్లూరు ఎంపీడీవోగా కె. ఎస్.రవికాంత్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎ.కొండూరు మండల నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన తుంగల స్వర్ణలత గన్నవరం మండలానికి బదిలీ అయ్యారు.


తోట్లవల్లూరు ఎంపీడీవోగా రవికాంత్


మోపిదేవి: స్వర్ణభారతి

మోపిదేవి, న్యూస్‌టుడే: మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా స్వర్ణభారతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. బంటుమిల్లి మండలం నుంచి ఆమె మోపిదేవికి బదిలీపై వచ్చారు. అవనిగడ్డలో విధులు నిర్వహిస్తున్న ఈవోపీఆర్డీ కమ్మిలి త్రిపురసుందరి సాధారణ బదిలీల్లో భాగంగా మోపిదేవిలో శనివారం బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయం, ఇతర అధికారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండల ఈవోపీఆర్డీగా మాదివాడ కృష్ణపరమాత్మ శనివారం బాధ్యతలు చేపట్టారు. వివిధ గ్రేడ్ల కార్యదర్శులు కృష్ణపరమాత్మను స్వాగతం పలికి అభినందించారు.

వరద బాధితులకు సాయం

దక్షిణచిరువోలు లంక(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: దక్షిణచిరువోలు లంకలో వరద బాధితులకు తిరుపూరుకు చెందిన ఐసీఈఏ సంస్థ ప్రతినిధులు దుప్పట్లు, దోమ తెరలు శనివారం పంపిణీ చేశారు. పంచాయతీ పరిధిలోని దక్షిణ చిరువోలులంక, ఎస్సీకాలనీ, ఒడుగువారిపాలెంలోని 400 మందికి సర్పంచి సనకా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి తోట జాహ్నవి, సంస్థ ప్రతినిధులు తారక మస్తాన్, కేటీ రామారావు తదితరులు పంపిణీ చేశారు.


దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేస్తున్న దాతలతో జనసైనికులు

కె.కొత్తపాలెం(మోపిదేవి), న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన పీస్ గాస్పెల్ మినిస్ట్రీస్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ బుర్రే శాంసన్ పర్యవేక్షణలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు విజయలక్ష్మి, షామియాన షాపు నిర్వాహకులు మత్తి మురళీకృష్ణ శనివారం 200 మంది వరద బాధిత కుటుంబాలకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు. జనసేన మండల అధ్యక్షుడు పూషడపు రత్నగోపాల్, మత్తి వంశీకృష్ణ, పోలిమెట్ల వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ కమల, మత్తి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: తమిళనాడులోని తిరుపూరుకు చెందిన ఐసీఈఏ సంస్థ సహకారంతో శనివారం స్థానిక ఏడోవార్డు కరకట్ట దిగువన ఉన్న వరద బాధితులు 20 మందికి, వసుమట్లలో 80 కుటుంబాలకు దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేశారు.

2 క్వింటాళ్ల చౌక బియ్యం పట్టివేత

నాగాయలంక, న్యూస్‌టుడే: మండలంలోని గణపేశ్వరం శివారు దిండికి చెందిన దేవనబోయిన నాగబాబు ఇతర గ్రామస్థుల నుంచి రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్మేందుకు తన ఇంట్లో నిల్వ ఉంచాడు. ఈ మేరకు ఎస్సై సోమవారం రాత్రి సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి తనిఖీ చేసి 10 సంచుల్లో ఉన్న 200 కేజీల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

★ ఏటిమొగకి చెందిన మద్దుల లీలావతి, అదే గ్రామానికి చెందిన చిట్టా కామేశ్వరరావు ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లీలావతి ఇంట్లో 950 కేజీలు, కామేశ్వరరావు ఇంట్లో 300 కేజీల బియ్యాన్ని గుర్తించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక టిప్పర్ల స్వాధీనం

పమిడిముక్కల, న్యూస్‌టుడే: ఐలూరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను శనివారం పమిడిముక్కల పోలీసులు మేడూరు డొంకరోడ్డులో స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి తహసిల్దారుకు అప్పగించామని ఎస్ఐ బి.శ్రీను తెలిపారు.

నాగాయలంక, న్యూస్‌టుడే: వేకనూరు నుంచి తలగడదీవికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో వారు రేమావారిపాలెం వంతెన వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాక్టరు నడుపుతున్న తుంగల వెంకన్నబాబు వద్ద ఇసుక తరలింపునకు అనుమతులు లేకపోవడంతో ట్రాక్టరును స్టేషన్‌కు తీసుకెళ్లి వాల్టా కేసు నమోదు చేశారు.

గురజాడలో అగ్నిప్రమాదం

గురజాడ(పమిడిముక్కల), న్యూస్‌టుడే: గురజాడలో శనివారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో కాండ్రు గణపతికి చెందిన 4 ఎకరాల గడ్డివామి, పశువులపాక అగ్నికి ఆహుతికాగా 4 గేదెలు తీవ్రంగా గాయపడ్డాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 5లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్టు స్థానికులు తెలిపారు. పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమారరాజా బాధితుడ్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ గోకులం పథకంలో పశువుల షెడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.

కారు దొంగతనం

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని ముఖ్య అనుచరుడు పాలడుగు రామ్ ప్రసాద్ కారును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. గుడివాడ వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని బైపాస్ రోడ్డు సమీపంలోని రామ్‌జీ అపార్టుమెంట్లో నివాసం ఉండే వైకాపా నాయకుడు రామ్ ప్రసాద్ టాటా సఫారి స్ట్రామ్ కారు వాడుతున్నారు. డ్రైవరుగా లింగవరానికి చెందిన సీహెచ్.సతీష్ పని చేస్తున్నాడు. రామ్ ప్రసాద్ ఎన్నికల తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో కారు గుడివాడలో గల తన అపార్టుమెంట్లో ఉండగా సతీష్ రోజూ వచ్చి దాన్ని శుభ్రం చేస్తుంటాడు. ఈ నెల 3న సతీష్ అపార్టుమెంటుకు వచ్చి చూడగా కారు కనిపించలేదు. వెంటనే యజమానికి తెలిపాడు. అతని సూచన మేరకు సతీష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతి నిర్మాతలు ఉపాధ్యాయులు

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని వక్తలు పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవో హోమ్‌లో కంచనపల్లి నాగకుమారి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ దేవరకొండ శ్రీనివాసరావు, అంగలూరు డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ ఎంవీజీ ఆంజనేయులు, జిల్లా కామన్ పరీక్షల బోర్డు కార్యదర్శి షేక్ జానీసాహెబ్, ఏజీకే పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.లక్ష్మీనరసమాంబ తదితరులు ప్రసంగించారు. ఉపాధ్యాయులు మేకా పద్మజ, కొప్పుల ఉమాదేవి, లోయ అనంతలక్ష్మి, సీఎస్‌వీసీఎస్.బాబు, గద్దే రమేష్, మైనంపాటి రామలక్ష్మి, లాము సునీలను సత్కరించారు. ట్రస్టు అధ్యక్షుడు కంచనపల్లి సుబ్రమణ్యం, ఎంఎస్‌వీ.సత్యనారాయణ బాబు, వంగిపురపు నవీన్, నరహరిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





ఉపాధ్యాయిని పద్మజను సత్కరిస్తున్న నిర్వాహకులు

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులను శనివారం సన్మానించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొక్కిలిగడ్డ మణిప్రభాకరరావు, విశ్రాంత ఎంఈవో వేమూరి మురళీకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు దాసరి రామ్మోహనరావు, కంఠంనేని సుధాకరరావు, వేమూరి రాధాకృష్ణ,, దోనేపూడి సురేంద్ర, విశ్రాంత ప్రిన్సిపల్ తగిరిశ సాంబశివరావులను చల్లపల్లి లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పూలదండలు, శాలువాలతో సత్కరించారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు కస్తూరి ప్రసాద్, నర్రా సాయిబాబు, ఎస్‌జీఏ భాషా, ముమ్మనేని నాని, ఎ.ఎల్.ఆర్.కె.ప్రసాద్, కాట్రగడ్డ రామ్మోహనరావు, కొల్లిపర మధు, తెదేపా నేత యార్లగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పామర్రు, న్యూస్‌టుడే: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం స్థానిక హితమ్ పాఠశాలలో ఘంటసాల, ఎన్టీఆర్ కళాపీఠం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకటమురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నతులుగా తీర్చిదిద్దేది గురువులే అన్నారు. అనంతరం పామర్రుకు చెందిన ఉపాధ్యాయులు కొండపల్లి రమేష్‌బాబు, రాధిక, తులసి, రఫీ, అంక రవి, శ్రీనివాస్, లంక నరేంద్ర, తనూజ, అరవపల్లి రావులను సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపల్ హేమంత రెడ్డి, టి5 యూత్ ఫౌండేషన్ ఫౌండర్ నాగరాజు, అనసూయ పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు


గురువులను సన్మానించిన కళాపీఠం సభ్యులు

భద్రతకు ప్రాధాన్యమివ్వాలి

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: బాణసంచా దుకాణాలన్నీ సరైన భద్రతా ప్రమాణాలు పాటించాలని గుడివాడ తాలూకా ఎస్ఐ ఎన్.చంటిబాబు సూచించారు. మల్లాయపాలెం పంచాయతీ పరిధిలోని బంటుమిల్లి రోడ్‌లో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను శనివారం రాత్రి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఎక్కడపడితే అక్కడ పేలుడు సామగ్రి నిల్వలు సహించేది లేదన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: మండల పరిధిలోని నక్కవానిదారి గ్రామంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి ప్రమాదం నుంచి బయటపడిన పచ్చా వీరబాబు కుటుంబానికి అదే గ్రామానికి చెందిన యువత స్పందించి రూ.66,000 ఆర్థిక సాయం అందించారు.

- కూటమి నేతలు స్పందించి రూ.20 వేల నగదు, 25 కిలోల బియ్యం అందించారు. కూటమి నేతలు బండే శ్రీనివాసరావు, గోగినేని సోమశేఖర్‌రావు, ఉల్లి శేషగిరి, బచ్చు వెంకటేశ్, దామెర్ల నారాయణ, కడవకొల్లు నాంచారయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందిస్తున్న నక్కవానిదారి గ్రామ యువత

- అవనిగడ్డ సీఐ యువకుమార్ శుక్రవారం రూ.10 వేలు ఇవ్వగా, పలువురు బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు.

అవనిగడ్డ: ఎస్వీఎల్ క్రాంతి అధ్యాపకులు, విద్యార్థినులు శనివారం కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతూ సంబరాలు చేసుకున్నారు. బాలురు విచిత్ర వేషాలతో సందడి చేయగా, బాలికలు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కళాశాల కరస్పాండెంటు దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ ఎస్వీ నాగేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.


దసరా వేషాలతో విద్యార్థులు

సందడిగా బతుకమ్మ సంబరాలు


బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థినులు

చోరీలన్నీ డైరీలోనే..

ద్విచక్ర వాహన చోరీల్లోనూ ఇదో క్రమశిక్షణ

రాజమహేంద్రవరం నేరవార్తలు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని చోరీ చేస్తాడు.. ఆ వివరాలు దైనందిని(డైరీ)లో రాసుకుంటాడు. ఎందుకు...? అనేగా మీ ప్రశ్న. పోలీసులకూ అదే సందేహం వచ్చింది. నిందితుడిని అడిగితే.. 'తిరిగి ఆ ప్రాంతంలో మరో చోరీ చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటా' అని చెప్పడంతో అవాక్కయ్యారు. చోరీల్లోనూ ఇలాంటి క్రమశిక్షణ పాటించే దొంగను రాజమహేంద్రవరం ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ ఎన్.మురళీకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. ఇటీవల నగరంలో రంభ-ఊర్వశి థియేటర్ ఉల్లి మార్కెట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కృష్ణా జిల్లాకి చెందిన చుండూరు రమేష్‌బాబు వద్ద ద్విచక్ర వాహన పత్రాలు లేకపోవడంతో స్టేషన్‌కు తరలించారు. అతన్ని విచారించగా పై కథంతా చెప్పుకొచ్చాడు. అతడి వద్ద పరిశీలించగా ఓ చిన్న డైరీలో ఇప్పటి వరకు చోరీ చేసిన ద్విచక్ర వాహనాల వివరాలు, ఆయా ప్రాంతాలు నోట్‌చేసి ఉన్నాయి. అందులో వివరాల మేరకు అతడు గడిచిన ఎనిమిది నెలల్లో రాజమహేంద్రవరం ఒకటో పట్టణ, భీమవరం, విజయవాడ, నున్న, ద్వారకా తిరుమల, ఏలూరు, పెద్దవేగి, నల్లజర్ల, వీరవల్లి, జగ్గంపేట తదితర ప్రాంతాల్లో మొత్తం 22 వాహనాలు చోరీచేసి పలువురికి విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. వీటి విలువ రూ.9.98 లక్షలు ఉంటుందని చెప్పారు. వాహనాలన్నీ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ చూపిన ఎస్సై ఆదినారాయణ, హెచ్‌సీ కె.సురేష్, పీసీ గణేష్, మహేష్, రబ్బాని, శ్రీను, వెంకటేష్‌లను డీఎస్పీ రమేష్ బాబుతోపాటు ఎస్పీ నరసింహకిషోర్ అభినందించారు.

AGRI BUSINESS

POULTRY

బ్రాయిలర్ షెడ్ల, బ్రాయిలర్ కోళ్ళ యూనిట్ 20,000 (ఇరవైవేలు) కెపాసిటీ అన్నిసౌకర్యాలతో లీజుకు కలదు. లీలనగర్ గ్రామం (నూజివీడు-తిరువూరు మెయిన్ రోడ్). ✆ 92476 76692.

AUTO

మేము వరద ప్రభావిత కార్లను (2021 & ఆపైన మోడల్ కార్లు మాత్రమే) కొనుగోలు చేస్తున్నాము, తక్షణ చెల్లింపు. కాల్: 9092555444.

VEHICLES FOR SALE

2009 Model 17 Feet Eitcher Van for Sale. Contact: 9849970994.

Honda City ZX Petrol 2020 Automatic Gear Top End with Sunroof 98,000 Kms excellent condition for sale ✆ 79770 67695.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

విజయవాడలో గల నెల్లూరు గోలి సోడా కంపెనీకి క్రింది ఇచ్చిన ఏరియాలలో డీలర్స్ కావలెను. ఏలూరు, రేపల్లె, అవనిగడ్డ, నూజివీడు, నందిగామ, గుడివాడ, మచిలీపట్నం. ✆ 94919 75554, 90909 19029

BUSINESS OFFER

Good Running Car Wash & Detailling Studio for Sale in Vijayawada. Contact ✆ 92679 23927.

FOR SALE

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. House hold goods shifting any time any where. ✆ 97043 64389, 92900 87673.

CONSULTANCY SERVICES

